దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

Reg.No : AMC/NTR/DCO/2024/03
BHAVANI
BHAVANI MUTUALLY AIDED COOPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే గుర్తింపబడిన సంస్థ)
మీ పొదుపుకు... మీ రాబడి... బంగారు భవిష్యత్తు కోసం
చిన్న డిపాజిట్ ... పెద్ద రాబడి ...
Plot No. 71, Road No.3, P&T New Colony No.2, VIJAYAWADA - 520 008. Ph : 0866 2489456, M : 898 575 3456.

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 337 | ది. 25-3-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 337 | Date : 25-3-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |

# రాజధాని అమరావతిలో నిప్పుపై నిగ్గు తేల్చండి

- పనులు వేగంగా జరుగుతున్న వేళ వరుస ఘటనలు... ప్రమాదాలా, కుట్రలా?
- కారణాలు వెలికి తీయండి : ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,మార్చి 24 (వార్తాప్రభ) :** రాజధాని అమరావతిలో నిప్పుపై నిగ్గు తేల్చాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత వంసగా జరుగుతున్న అగ్నిప్రమాద ఘటనలు నిజంగా ప్రమాదాలా, లేక దాని వెనుక కుట్ర కోణం ఉందా అనేది వెలికి తీయాలని సిఎం ఆదేశించారు. వరుస ఘటనలు, అవి జరుగుతున్న తీరు చూస్తుంటే కుట్ర కోణం ఉందనే అనుమానం వస్తోందని... ఆ దిశగా మరింత లోతుగా అన్నికోణాల్లోనూ విచారణ జరపాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. గతంలో జరిగిన కొన్ని ఘటనలు... ఇప్పుడు రాజధాని ప్రాంతంలో జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని కుట్ర కోణం ఉందా అనే విషయం కూడా విశ్లేషించి వాస్తవాలు బయటకు తీయాలన్నారు. రాయపూడిలో హెచ్‌వోడీ టవర్ల నిర్మాణం వద్ద నిర్మాణ సంస్థకు చెందిన పైపులు గత రాత్రి దగ్ధం అయిన ఘటనపై సచివాలయంలోని తన చాంబర్‌లో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్, ఇంటలిజెన్స్ చీఫ్ మహేష్ కుమార్ లడ్డాలతో సిఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రమద ఘటన గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏ సమయంలో ప్రమాదం జరిగింది... ఎన్నింటికి అగ్నిప్రమాదంపై ఫైరింజన్‌కు కాల్ వచ్చింది అనే విషయాలను సిఎం అడిగి తెలుసుకున్నారు. ప్రమాద స్థలంలో అంత త్వరగా మంటలు వ్యాపించడానికి కారణాలు ఏంటని అడిగి తెలుసుకున్నారు. ఫోరెన్సిక్ ఎవిడెన్స్ ద్వారా ఘటనకు కారణాలను కనిపెట్టాలని సిఎం సూచించారు.

**సిసి కెమేరాలు పెట్టాలి... పెట్రోలింగ్ పెంచాలి..** "రాజధానిలో పెద్దఎత్తున నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కోట్ల విలువైన సామగ్రి రాజధాని ప్రాంతంలో నిల్వచేసి పెట్టారు. పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి... ఇలాంటి సమయంలో జరుగుతున్న ఘటన వల్ల అనవసరమైన అడ్డంకులు ఏర్పడతాయి. ఈ నేపథ్యంలో పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజధాని ప్రాంతంలో, పనులు జరుగతున్న దగ్గర అదనపు పెట్రోలింగ్ నిర్వహించాలి. ప్రతి నిర్మాణ సంస్థ తమ సామగ్రి నిల్వ చేసుకునే యార్డులో సిసి కెమేరాలు తప్పక ఏర్పాటు చేయాలి. అదే విధంగా సామగ్రి నిల్వ కేంద్రాల వద్ద వ్యక్తిగత భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి. డ్రోన్ కెమేరాలు ద్వారా ఆయా ప్రాంతాల్లో భద్రతను పర్యవేక్షించాలి. తమ సామగ్రి ఉన్న యార్డుల వద్ద తగిన భద్రత ఏర్పాటు చేసుకోవడంతో పాటు, భద్రతా చర్యలు చేపట్టడంపై కూడా నిర్మాణ సంస్థలు దృష్టి పెట్టాలి. అలాగే అనుమానితుల కదలికలపై నిఘా పెట్టాలి. వారి రాకపోకలను కూడా గమనించాలి. అనుమానితులు ఉంటే ప్రశ్నించాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. వరుస ఘటనలో అలజడి సృష్టించాలని ఎవరైనా ప్రయత్నిస్తున్నట్టు తేలితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించ వద్దని... కఠిన చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు.

# లోకసభ, అసెంబ్లీ స్థానాల పెంపు


## ఏపీ..తెలంగాణలో పెరిగేది ఇలా..!



**న్యూఢిల్లీ,మార్చి 24 (వార్తాప్రభ) :** కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. లోక్ సభ తో పాటుగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలు 50 శాతం పెంచాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా మిత్రపక్షాల నేతలకు సమాచారం ఇచ్చారు. మహిళా రిజర్వేషన్ల అమలుకు సిద్ధమైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పార్లమెంట్ తో పాటుగా అసెంబ్లీ స్థానాలకు భారీగా పెరగనున్నాయి. నియోజకవర్గాల పునర్విభజన 2029 ఎన్నికల నుంచి అమల్లోకి వచ్చేలా బిల్లు తెచ్చేందుకు కేంద్రం సన్నద్ధమవుతోంది. కేంద్రం సంచలన నిర్ణయం అమలు దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. లోక్ సభతో పాటుగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలు 50 శాతం మేర పెరగనున్నాయి. ఈ మేరకు ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాలు 543 నుంచి 816కి పెరుగుతాయి. ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభ నియోజకవర్గాలు 263కు తెలంగాణలో 179కి చేరతాయి. 2029 ఎన్నికల నుంచే నియోజకవర్గాల పునర్విభజన అమలు చేసేందుకు తుది కసరత్తు జరుగుతోంది. దేశవ్యాప్తంగా 4,123 ఉన్న అసెంబ్లీ స్థానాలు 6,185కి చేరతాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఉన్న 175 ఎమ్మెల్యే స్థానాలు 263కి, తెలంగాణలో ప్రస్తుత 119అసెంబ్లీ స్థానాలు 179కి పెరుగుతాయి. ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి, తెలంగాణలో 17 నుంచి 26కి చేరే అవకాశం ఉంది. తాజాగా జరిగిన ఎన్డీఏ పక్షాల సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భాగస్వామ్య పక్షాల నేతలకు వెల్లడించారు. ఈ సమావేశాల్లోనే ఈ మేరకు బిల్లు తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, ఇదే అంశం పైన కాంగ్రెసేతర విపక్షాలతోను విడిగా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్‌తోనూ అమిత్ షా మాట్లాడే అవకాశం ఉంది. అయితే.. నియోజకవర్గాల సంఖ్య పెంచడానికి వీలుగా ముందుగా మహిళా రిజర్వేషన్ చట్టం, డీలిమిటేషన్ చట్టాలకు సవరణలు ప్రతిపాదిస్తూ ఈ పార్లమెంటు సమావేశాల్లో బిల్లులు తీసుకురానున్నారు. లోక్‌సభలో ఇందుకు సంబంధించిన బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేయనుంది. చకచకా సీట్ల పెంపు కార్యక్రమం పూర్తిచేసి 2029 ఎన్నికల్లో అమలు చేసే విధంగా కసరత్తు చేస్తున్నారు. దీంతో, రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ భారీ సంఖ్యలో ఎంపీ, అసెంబ్లీ స్థానాలు ప్రస్తుతం ఉన్న వాటి కంటే 50 శాతం మేర పెరగనున్నాయి. మహిళలకు ఏపీలో లోక్ సభ 13, అసెంబ్లీ స్థానాలు 87 సీట్లు మహిళలకు కేటాయించనున్నారు. అదే విధంగా తెలంగాణలో మహిళలకు 9 లోక్ సభ, 60 అసెంబ్లీ స్థానాలకు దక్కనున్నాయి. ఎస్సీ, ఎస్టీ లకు రిజర్వేషన్ మేరకు సీట్లను ఖరారు చేయనున్నారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మరిన్ని నిధులు మంజూరు చేయండి

- కేంద్ర జల్ శక్తి శాఖకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వినతి
- జల్ జీవన్ మిషన్ 2.0కి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అవగాహన ఒప్పందం
- కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**న్యూఢిల్లీ, మార్చి 24 (వార్తాప్రభ) :** ప్రతి గ్రామంలో.. ప్రతి ఇంటికీ తాగు నీరు అందించాలన్న జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను నిబద్ధతతో ముందుకు తీసుకువెళ్లేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి మరింత సహకారం అవసరం అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ తెలియ చేశారు. గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేసిందనీ, వారు సమర్పించిన డీపీఆర్ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా ఉందని వివరించారు. కూటమి ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ మరో 13 లక్షల ఇళ్లు జల్ జీవన్ మిషన్ ఎంఓయూ లోని ఆర్టికల్ 1 లక్ష్యాలకు దూరంగా ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు. మంగళవారం జల్ జీవన్ మిషన్ 2.0కి సంబంధించి కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఢిల్లీలో కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ సమక్షంలో కేంద్ర ప్రభుత్వం తరఫున జల్ శక్తి మంత్రిత్వశాఖ నుంచి తాగు నీరు మరియు పారిశుద్ధ్య విభాగం జాయింట్ సెక్రటరీ స్వాతి మీనా నాయక్, రాష్ట్ర ప్రభుత్వం తరఫున పంచయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. జల్ జీవన్ మిషన్ 2.0 లక్ష్యాలకు అనుగుణంగా 2028 డిసెంబర్ నాటికి రాష్ట్రంలో ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా తాగునీరు అందించే ప్రక్రియను పూర్తి చేయాలని కేంద్ర జల్ శక్తి మంత్రిత్వశాఖ సూచించింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్న జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్లేందుకు నిరంతర మద్దతు అందిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ కి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు. జల్ జీవన్ మిషన్ 2.0 కింద 2028 డిసెంబర్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా తాగు నీరు అందించే విధంగా ప్రణాళికలను ముందుకు తీసుకువెళ్తున్నాం. ఆ అశాస్త్రీయమైన డీపీఆర్ కి అనుగుణంగా మంజూరైన నిధులతో పూర్తి స్థాయి లక్ష్యాలను చేరుకోవడం సాధ్యం కాదు. కేంద్రం నుంచి వచ్చిన మొత్తం నిధులు ఖర్చు చేసినా మరో 13 లక్షల గృహాలు తాగునీటి సరఫరాకు దూరంగా ఉండిపోవాల్సిన పరిస్థితి. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అదనంగా నిధులు కేటాయించాలని కోరుతున్నాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున మా విన్నపాన్ని స్వీకరించి రాష్ట్రంలో నిర్దిష్ట లక్ష్యం దిశగా జల్ జీవన్ మిషన్ పనులు పూర్తి చేసేందుకు సహకరించాల"ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర జల్ శక్తి మంత్రిత్వశాఖ కార్యదర్శి అశోక్ మీనా, జల్ జీవన్ మిషన్ డైరెక్టర్, అదనపు కార్యదర్శి కమల్ కిషోర్ సోన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు శశిభూషణ్ కుమార్ ఎంఓయూపై సంతకాలు చేశారు.

# ఇది తెలుగుదేశం పార్టీ 3.0 వర్షన్

- పార్టీలో సమూల మార్పులు తీసుకువచ్చి పటిష్టంగా ముందుకు తీసుకువెళ్తాం
- క్షేత్రస్థాయిలో పనిచేసే వారిని నేరుగా గుర్తించాలనేదే మా లక్ష్యం
- పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో బాగాపనిచేసిన 19 మంది కార్యకర్తలకు వేదికపై అవకాశం
- తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రెండో ముఖ్యమంత్రి తెలుగుదేశం యూనివర్సిటీనే
- తెలుగుదేశం పార్టీ నాయకులను తయారుచేసే కార్ఖానా
- 2019-24 మధ్య సామాన్య ప్రజలపై దాడి చేశారు
- కలిసికట్టుగా పనిచేస్తే మనం ఆశించిన మార్పు సాధ్యమవుతుంది
- టీడీపీ క్లస్టర్ ఇంఛార్జ్ లతో 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశం



**మంగళగిరి,మార్చి 24 (వార్తాప్రభ) :** ఇది టీడీపీ 3.0 వర్షన్. పార్టీలో సమూల మార్పులు తీసుకువచ్చి ఇంకా పటిష్టంగా ముందుకు తీసుకువెళ్తామని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ శాఖల మంత్రి మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో టీడీపీ క్లస్టర్ ఇంఛార్జ్ లకు శిక్షణా తరగతుల్లో భాగంగా 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ యూనివర్సిటీ లాంటిది. ఎంతోమంది గొప్ప నాయకులను తెలుగుదేశం పార్టీ తయారుచేసింది. తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి తెలుగుదేశం యూనివర్సిటీనే, రెండో ముఖ్యమంత్రి కూడా తెలుగుదేశం యూనివర్సిటీనే. తెలుగుదేశం పార్టీ నాయకులను తయారుచేసే కార్ఖానా. గతంలో గండిపేటలో నిరంతరం పార్టీ శిక్షణ తరగతులు జరిగేవి. చాలా మంది ఉపముఖ్యమంత్రులు అయినవారు ఉన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అయినవారు ఉన్నారు. ఇప్పుడు ఏడాదిలో కనీసం 300 రోజులు పార్టీ శిక్షణ తరగతులు జరగాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మేం మీకు పదవులు ఇస్తున్నాం, కానీ ఏం చేయాలో చెప్పడం లేదు. చాలామందికి వారి బాధ్యతలు ఏంటో తెలియవు. వేటి ఆధారంగా పార్టీ తమను గుర్తిస్తుందో చాలామందికి తెలియదు. ఈ శిక్షణ తరగతుల ద్వారా వారికి అవగాహన వస్తుంది.

**దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 94శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది..** పార్టీలో పనిచేసే వారిని గుర్తించేందుకు యాప్ తీసుకువచ్చాం. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడం వల్ల పనిచేసేవారిని, చేయనివారిని గుర్తించవచ్చు. ఓవైపు శిక్షణ తరగతులు, మరోవైపు 'మై టీడీపీ' యాప్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నాం. ఓ కార్యక్రమానికి పిలుపునిస్తే దానిని సక్రమంగా నిర్వర్తించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. 2019 నుంచి 2024 వరకు మనల్ని ఎన్నో ఇబ్బందులకు గురిచేశారు. అక్రమ కేసులు పెట్టారు. దేవాలయం లాంటి టీడీపీ కార్యాలయంపైనే దాడి చేశారు. ఏ తప్పూ చేయని చంద్రబాబు గారిని 53 రోజుల పాటు రాజమండ్రి జైలులో బంధించారు. దీంతో అందరం ఉద్యమించాం. ఆ ఉద్యమం వల్లే దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 94శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. వైసీపీని 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారు. ఇందుకు వారి అహంకారమే కారణం. నాకు రాష్ట్రంలో మూడో అత్యధిక మెజార్టీ వచ్చిందని అహంకారానికి పోకూడదు. అందరినీ కలుపుకొని పోవాలి. కులాలకు అతీతంగా అందరూ నాకు ఓటేశారు కనుకనే అంత మెజార్టీ వచ్చింది. నాపై బాధ్యత పెరిగింది. నా పనులు సక్రమంగా చేస్తున్నాను. దీనిని అందరూ గుర్తుపెట్టుకోవాలి. ప్రజలు అహంకారాన్ని ఒప్పుకోరు. అది గమనించాలి.

**2019-24 మధ్య సామాన్య ప్రజలపై దాడి చేశారు..** తెలుగుదేశం పార్టీలో క్లస్టర్లది చాలా కీలకపాత్ర. యూనిట్, బూత్ లను సమర్థంగా నడిపించగల వ్యక్తులు మీరు. మీపై బాధ్యత ఉంది. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను సమీక్షించాలి. మీరు పార్టీని నడిపించాలి. అందుకే పార్టీ సిద్ధాంతాలు, విధులు, బాధ్యతలపై శిక్షణ తరగతులు ఏర్పాటుచేయడం జరిగింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన హామీలు పద్ధతి ప్రకారం నెరవేరుస్తున్నాం. సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం. 2019-24 మధ్య సామాన్య ప్రజలపై దాడి చేశారు. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు, ఆయన భార్య కలిసి హత్య చేశారు. డాక్టర్ సుధాకర్ ను హింసించారు. తన సోదరిని వేధిస్తున్నారని ప్రశ్నించిన అమర్ నాథ్ గౌడ్ ను చంపారు. మన పార్టీకి చెందిన తోట చంద్రయ్యను హత్య చేశారు. ఇవన్నీ మనం మర్చికూడదు. ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తీసుకురావాలి.

**పార్టీకే ప్రథమ ప్రాధాన్యత...** తెలుగుదేశం పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు వంటింది. వారంలో ఒక రోజు పార్టీ కార్యాలయానికి సమయం కేటాయిస్తున్నాను. ఆ వారంలో నా శాఖకు సంబంధించిన కార్యక్రమం ఉన్నా పార్టీకే ప్రాధాన్యత ఇస్తున్నా. అందరం కలిసికట్టుగా పనిచేసి ప్రతి బూత్ లో మెజార్టీ తీసుకువస్తే 175 స్థానాల్లో విజయం సాధించవచ్చు. నాకు 91వేల మెజార్టీ వచ్చినా 8శాతం బూత్ లలో మైనస్ వచ్చింది. దీంతో ఇప్పటి నుంచే నేను కసరత్తు చేస్తున్నా. రాష్ట్రవ్యాప్తంగా బలహీనంగా ఉన్న బూత్ ల బలోపేతంపై దృష్టిసారించాం.

## దస్తావేజులు పోయినవి

ఎన్.టి.ఆర్. జిల్లా, జి.కొండూరు మండలం, వెలగలేరు గ్రామం, యాదవ బజారు, డోరు నెం.2-12రు కాపురస్తులు చనుమోలు శ్రీనివాసరావు భార్య చనుమోలు ఉషారాణి అను మేము మా స్వార్జితపు సొమ్ముతో ది.30-04-2025వ తేదీన వజ్రాల వెంకటేశ్వర రెడ్డి తరపున గర్నేపూడి సత్యనారాయణ వలన స్థిరాస్తి మైలవరం మండలం, పుల్లూరు గ్రామ ఆర్.యస్.నెం. 246/2ఎ1 రు దాఖలా య.1-20సెంట్లు స్థిరాస్తి శేరీ మెరక భూమిని క్రయమును పొంది, మైలవరం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో నెం.2450/2025 రుగా మా యిరువురి పేర్లతో జాయింటుగా రిజిస్ట్రేషన్ చేయించుకోబడిన విక్రయ దస్తావేజులు ఇటీవల కాలములో మేము ఆటోలో మా యింటి నుండి జి.కొండూరు గ్రామమునకు ఆటోలో వెళుతుండ గా మార్గమధ్యమున సదరు నెం.2450/2025 రు రిజిష్టర్డు ఒరిజినల్ విక్రయ దస్తావేజుకు సంబంధించిన ఫైలు కవరు పోయినది.సదరు కవరు చుట్టుప్రక్కల ఎంత వెతికిననూ దొరికి వుండలేదు.కావున ఎవరికైనా దస్తావేజులు కనపడిన యెడల మాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును.వాటిని ఎవ్వరైనా దుర్వినియోగపరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందుమని, సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంత ములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.

ఇట్లు
చనుమోలు ఉషారాణి, W/O శ్రీనివాసరావు
వెలగలేరు గ్రామం, జి.కొండూరుఅందలం,ఎన్.టి.ఆర్. జిల్లా
సెల్ నెం :9505466062

## పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, సీతారామపురం, జమిందార్ వీధి, డోరు నెం.30-20/2-27సి కాపురస్తులు అద్దాల నారాయణమూర్తి గారి కుమారుడు అద్దాల మోహన్‌సాయి అను నేను విజయవాడలో ది.14-01-2021న జారీచేసిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.యు2198381 మరియు కొన్ని కాగితములు కలిగిన కవర్‌తో ఉన్నటువంటి ఫైల్ ది.10-07-2021వ తేదీన మా ఇంటి వద్ద నుండి సూర్యారావుపేటలోని సివిల్‌కోర్టు దగ్గరకు వెళ్లు సందర్భములో జారి పడిపోయినవి. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాస్‌పోర్టును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియ జేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టు దొరికినయెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సెల్ నెం. 8341086769

# ఇలా అయితే ఎలా?

- నిర్దేశిత గడువు మేరకు పనులు జరిగి తీరాలి
- లేకపోతే అమరావతి రావాల్సి ఉంటుంది
- ఇరిగేషన్ సమీక్ష సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు



**అమరావతి,మార్చి 24 (వార్తాప్రభ) :** అత్యంత కీలక మైన ఇరిగేషన్ రంగానికి సంబంధించి పనులు శరవేగంతో పూర్తి చేసి ఫలితాలు ప్రజలకు అందివ్వాలని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తోందని జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. అందులో భాగంగానే ప్రతి పనికి, ప్రతి ప్రాజెక్టుకి గడువు నిర్దేశించుకుని ఆ లోపు పూర్తి చేయాలని లక్ష్యాలు విధించామన్నారు. ఇందుకు సర్వహంగులు ఒడ్డుతున్నామన్నారు. ఇదే విషయాన్ని ప్రజలకు కూడా పదే,పదే చెబుతున్నామని ఆయన చెప్పారు. అయితే ఆచరించాల్సిన అధికార యంత్రాంగం, ఇంజనీరింగ్ నిపుణులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలు సంయుక్త బాధ్యతతో, జవాబుదారీతనంతో ముందుకు తీసుకెళ్లాలని, అప్పుడే ప్రజలకు ఇచ్చిన మాట నిలబడుతుందని ఆయన అన్నారు. మంగళవారం ఆయన వెలిగొండ ప్రాజెక్ట్, పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల పురోగతి పై ఇరిగేషన్ శాఖ అధికారులతో, ఏజెన్సీల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్స్ లైనింగ్ పనుల విషయంలో టైం షెడ్యూల్ కి అనుగుణంగా పనులు జరగకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతివారం సమీక్ష జరుపుతుంటే ఎప్పటికప్పుడు మెరుగుపరచుకుంటాం అనడంలో అర్థం లేదన్నారు. జాప్యానికి కారకులైన వారు, అమరావతి వచ్చి సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుంది అన్నారు. ఇలా అయితే ఎలా అని ప్రశ్నించారు. వెలిగొండ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల పురోగతిపై అధికారులను గణాంకాలు అడిగి తెలుసుకున్నారు.

# చక్ర దిగ్బంధంలో కొత్తపేట



**విస్సన్నపేట,మార్చి 24 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కొత్తపేట ప్రాంతంలో టిడిపి వైసిపి పార్టీల ఆధ్వర్యంలో మౌలిక వసతులు కల్పించింది లేదని సిపిఎం నాయకులు నాగరాజు, జ్ఞానరత్నంలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రాంతంలో రోడ్డు ఏర్పాటు చేస్తామని కొలతలు కొలుచుకొని నమ్మకంగా చెప్పి ఆ రోడ్డును కొందరు ఐజాక్ చేశారని ఆ నిధులను వేరే ప్రాంతానికి తరలించారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి బీసీ నాయకులు పలగాని మాధవరావు పాల్గొన్నారు.

# సకాలంలో పన్నులు చెల్లించండి పట్టణ అభివృద్ధి తోడ్పడండి



**తిరువూరు,మార్చి 24 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మున్సిపల్ కమిషనర్ కే మనోజ మాట్లాడుతూ సకాలంలో ఇంటి పన్నులు మరియు కాళీ స్థలం పన్నులు చెల్లించండి ప్రభుత్వం వడ్డీ పై 50% రాయి తీ వస్తుంది సెలవు రోజుల్లో కూడా పన్నులు చెల్లించుకోవడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు సిబ్బంది మీకు అందుబాటులో ఉంటారు వాటర్ టాక్స్ కూడా చెల్లించండి చివరి తేదీ మార్చి 31 వరకు ప్రభుత్వం ఈ ఇచ్చిన సదవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకొని మున్సిపాలిటీ అభివృద్ధి సహకరించాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# గరికపాటి వ్యాఖ్యలు కరెక్ట్ కాదు



**హనుమాన్ జంక్షన్,మార్చి 24 (వార్తాప్రభ) :** గత కొద్దిరోజులు క్రితం రాజమండ్రి తెలుగు మహాసభలలో ప్రవచనకర్త గరికపాటి నరసింహా రావు చదువుకునే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన మాటలు విద్యార్థుల యొక్క మనోభావాలు దెబ్బ తినే విధంగా ఉన్నాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కోడేబోయిన బాబి ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. చదువుకునే విద్యార్థుల పట్ల ఆయన బట్టలు బూట్లు పుస్తకాలు ఆఖరికి మహనీయురాలు డొక్కా సీతమ్మ పేరు మీద నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం గురించి కోడి గుడ్లు ఇస్తేనే చదువుతారా చదివితే చదవమనండి లేకపోతే పొమ్మనండి అని హేళనచేసే విధంగా మాట్లాడటం సరైనది కాదని ఆయన చేసిన వ్యాఖ్యలు విద్యార్థుల యొక్క ఆత్మ సైరాని దెబ్బతీసే విధంగా ఉన్నాయని, గతంలో సినీ నటులు పద్మభూషణం చిరంజీవి గురించి కూడా ఇదే విధంగా మాట్లాడటం జరిగిందని ఆఖరికి క్షమాపణ చెప్పవలసి వచ్చింది అని ఇటువంటి వ్యక్తులకు పద్మశ్రీ లాంటి ఉత్తమమైన బిరుదు ఇచ్చి గౌరవించడం జరిగిందని ఆయన అంతటికీ ఆయనే వివాదాలు కొని తెచ్చుకోవడం పొరపాటుగా మారిందని ఆయన వెంటనే విద్యార్థులకు క్షమాపణచెప్పి ఆయన చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని బాబి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

# పేరులో ఉన్న గొప్పతనం మాట్లాడే మాటలలో లేదు

- విస్సన్నపేట మండల వైసీపీ అధ్యక్షులు దుర్గారావు ఓలేటి



**విస్సన్నపేట,మార్చి 24 (వార్తాప్రభ) :** మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి సతీమణిని సుభాషిణి అనే పేరు కలిగిన వీర మహిళ తులనాడటం విడ్డూరంగా ఉన్నదని మండల వైసీపీ అధ్యక్షులు దుర్గారావు ఓలేటి అన్నారు. మండల వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుభాషిని అంటే మంచి భాష మాట్లాడగలిగిన వారికి మాత్రమే ఆ పేరు పెడతారని కానీ కొందరు తమకు గుర్తింపు రావాలని నానాపాట్లు పడుతూ ఉంటారని అలాంటి వాళ్ళలో ఆమె ఒకరిని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి సిరసాని ప్రకాష్ , ఎంపీపీ గద్దల మల్లయ్య, పట్టణ వైసీపీ అధ్యక్షులు ఎన్వి కుటుంబరావు, జిల్లా నాయకులు జయరాజు జయకర్, లాలయ్య నటరాజ్ లాజర్ దస్తగిరి కాంతయ్య సుదర్శనశీ మండల యూత్ అధ్యక్షుడు గోనెల రవి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు ఎస్ మంగయ్య, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఆలీ, సోషల్ మీడియా కార్యదర్శి గంజినబోయిన సీతారామయ్య టౌన్ యూత్ అధ్యక్షుడు కే సునీల్, తాత కుంట్ల ఇన్చార్జి సర్పంచ్ మేడ మల్లయ్య, తాతకుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు కాలేషా, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



కాకినాడ లో నిర్వహించిన ఆత్మీయ అభినందన సత్కార సభకు విచ్చేసిన గానకోకిల శ్రీమతి పి.సుశీల నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న ఆకాశవాణి గాయకుడు రాజబాబు

-కాకినాడ,మార్చి 24 (వార్తాప్రభ) :

# కాకినాడలో టౌన్ ప్లానింగ్ కార్యకలాపాలపై సమీక్ష





**కాకినాడ,మార్చి 24 (వార్తాప్రభ) :** కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్, కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో అమలవుతున్న లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్' తో పాటు ఇతర టౌన్ ప్లానింగ్ కార్యకలాపాల పురోగతిపై మంగళవారం సమగ్ర సమీక్షా నిర్వహించారు. కాకినాడ స్మార్ట్ సిటీ సమావేశ మందిరంలో డిసిపి కెవి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి టౌన్ ప్లానింగ్ రీజినల్ డైరెక్టర్ సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రస్తుత పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ఎల్టిపిఎస్ అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు. సమావేశంలో ముఖ్యంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం, పెండింగ్ కేసుల క్లియరెన్స్, ఫీల్డ్ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, ప్రజలకు అందుతున్న సేవల వేగం వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటించాలని, నిర్దేశిత కాలపరిమితిలో పరిష్కారం ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనధికార నిర్మాణాల నియంత్రణ, పట్టణ ప్రణాళికా నిబంధనల అమలు, భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలపై కూడా దృష్టి సారించారు. నగర అభివృద్ధి దిశగా సమన్వయంతో పని చేయాలని నగర పాలక, కవుడా అధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ రీజినల్ డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం టీపీ కార్యకలాపాలను వేగవంతం చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అధికారులకు ఆదేశించడం జరిగిందని పేర్కొన్నారు. సమావేశంలో అధికారులు తమ విభాగాల పనితీరుపై వివరాలు అందించగా, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించడం జరిగిందన్నారు. నగర అభివృద్ధికి టౌన్ ప్లానింగ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సమావేశంలో బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది కాకుండా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి మహోన్నత వరం


- కృష్ణ సుధా వ్యవసాయ పర్యావరణ శాస్త్ర కేంద్రం
- తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు





**విస్సన్నపేట,మార్చి 24 (వార్తాప్రభ) :** నూనె గింజల సాగు నైపుణ్యాభివృద్ధి మరియు వాటి అదనపు విలువల శిక్షణా కేంద్ర కార్యక్రమంలో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గ పరిసర ప్రాంత వాసులకు కృష్ణ సుధా వ్యవసాయ పర్యావరణ శాస్త్ర కేంద్రం మన నియోజకవర్గంలో ఉండటం మన రైతాంగానికి మహోన్నత వరమనారు. విశిష్ట అతిథులు సీనియర్ శాస్త్రవేత్త భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి నూనె గింజల పరిశోధన సంస్థ హైదరాబాద్, నాబార్డ్ జిఎం మిలియన్ సోషల్కార్, వ్యవస్థాపకులు చదలవాడ సుధా నాగేశ్వరరావు దంపతులు, సంచాలకులు డాక్టర్ సుబ్బారాయుడు, మానిటరింగ్ డిపార్ట్మెంట్ దుర్గాప్రసాద్ మార్కెటింగ్ మేనేజర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొండ పర్వ గ్రామ సర్పంచ్ జి రమేష్ బాబు , మాజీ సహకార సంఘ అధ్యక్షులు చంద్రశేఖర్, కలగర లక్ష్మీపురం రైతు గరిమెళ్ళ లోకేశ్వరరావు, తిరువూరు గంపలగూడెం ఏ కొండూరు రెడ్డిగూడెం మండలాల రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యునికి కృష్ణ సుధా యాజమాన్యం పట్టు శాలువాతో కొండపల్లి బొమ్మలను బహుమతిగా అందించి ఘన సన్మానం నిర్వహించారు

# విస్సన్నపేట నియోజకవర్గ మార్గంకు రూట్ క్లియర్ !




**విస్సన్నపేట,మార్చి 24 (వార్తాప్రభ) :** లోక్సభ అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు 20 11 జనాభా లెక్కలనే పాతిపదికగా తీసుకోవాలని కేంద్రం నిర్ణయించడం ఏపీలో పెరిగే నియోజకవర్గాలలో విస్సన్నపేట కూడా ఉన్నట్లు సర్వత్రా వినిపిస్తుంది. స్థానాలను 50% పెంచి 33% రిజర్వేషన్లు మహిళలకు కల్పించే బిల్లును పార్లమెంటు సెషన్ లోనే ప్రవేశపెట్టే అవకాశం ఉండటంతో ఆంధ్ర రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాలు 175 నుండి 263 వరకు పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం అందుతోంది. అది జరిగిన నాడు నవ్యాంధ్ర రాజకీయ ముఖచిత్రం మార్చే కీలక పరిణామం లో భాగంగా విస్సన్నపేట నియోజకవర్గంగా దగ్గర మండలాలను కలుపుకొని ఏర్పాటు చేసే వ్యూహం ఉన్నట్లు సుదీర్ఘకాలంగా వినిపిస్తుంది. అదే సమయంలో ప్రప్రథమంగా 20 11 జనాభా లెక్కల ప్రాతిపదిక ప్రకారం అత్యధిక శాతం ఓసీ సామాజిక వర్గం ఉండటం వలన తొలి ఓసి అభ్యర్థి అసెంబ్లీకి పోటీ చేసే అవకాశం ఉన్నందున ఇప్పటికే పరిసర మండలాలలో రాజకీయ ఆర్థిక సామాజిక బలాలున్న విద్యాసంస్థల అధినేత ఒకరు ఇప్పటికే రాజకీయ పదవులు అనుభవిస్తున్న కుటుంబం ల్యాండ్ లార్డ్ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ నాయకులు వేరొకరు కూటమి ప్రభుత్వ గెలుపుకు నియోజకవర్గ స్థాయిలో రాజకీయపరంగా ఆర్థికపరంగా సామాజిక వర్గ పరంగా సారధ్యశీ వహించిన ఎన్ఆర్ఐ మరి ఒకరు తెరపైకి వచ్చే అవకాశం ఉన్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి.

# మ్యాక్స్ ఫ్యాషన్ ఆధ్వర్యంలో ఘనంగా లాక్మే ఫ్యాషన్ వీక్




**విజయవాడ,మార్చి 24 (వార్తాప్రభ) :** రెండు దశాబ్దాలు, లక్షలాది వార్డ్ రోబ్‌లు, లెక్కలేనన్ని స్టైల్ ని తీసుకువచ్చిన మ్యాక్స్ ఫ్యాషన్ ఇప్పుడు కేవలం తన వార్షికోత్సవాన్ని జరుపుకోవడమే కాకుండా, భారతదేశం లోని అత్యంత ప్రతిష్టాత్మకమైన రన్‌వేలలో ఒకదానిపై ఒక పూర్తిస్థాయి ఫ్యాషన్ పార్టీని నిర్వహించింది. మ్యాక్స్ స్టైల్ లో లాక్మే ఫ్యాషన్ వీక్ ను ఘనంగా నిర్వహించింది. 35 విభిన్న రూపాల్లో ఒక సంప్రదాయ ఫ్యాషన్ షో ఆవిష్కృతమైందని అన్నారు. ఇది ఒక ఫ్యాషన్ షో కన్నా, యువ భారతదేశం వాస్తవానికి ఎలా దుస్తులు ధరిస్తుందో, స్టైల్ ని ఎలా పొందుతుందో తెలిపే ఒక అద్భుతమైన వేడుక అని మ్యాక్స్ ఫ్యాషన్ ప్రతినిధి సుమిత్ చందన చెప్పారు. ఎలాంటి సంకోచం లేకుండా తనదైన శైలిలో. మూడు పేర్లు వేదికపై ప్రకటించబడ్డాయని, సిద్ధాంత్ చతుర్వేది, అలయా ఎఫ్ మరియు కల్కి కేక్లా తో ఫ్యాషన్ వీక్ ఆకట్టుకుందన్నారు. ఈసారి ప్రదర్శన సమకాలీన రోజువారీ శైలి పట్ల మాక్స్ యొక్క విధానాన్ని ప్రతిబింబించిందని, అది కూడా చాలా అప్రయత్నంగా, ఆత్మవిశ్వాసంతో మరియు ధరించడానికి సులభంగా ఉండేలా ఉన్నాయన్నారు. అన్ సీరియస్ ఎవ్రీథింగ్". ఇది ఫ్యాషన్ పట్ల ఉల్లాసభరితమైన, నిశ్చింత వైఖరిని మేళవించే ఒక అద్భుతమైన భావన. ఈ కలెక్షన్ అర్బన్, స్పోర్ట్స్ కోర్ మరియు కోర్ క్యాజువల్ అనే మూడు కీలక శైలుల ద్వారా ఆవిష్కరించబడిందని, ఇది ఆధునిక దుస్తుల పట్ల అప్రయత్నమైన మరియు భావవ్యక్తీకరణతో కూడిన విధానాన్ని ప్రతిబింబిస్తుంది. అర్బన్, మహిళల కోసం సిట్రస్ ప్రింట్లు, క్రోచెట్ టెక్చ్సర్లు మరియు రిలాక్స్ కో-ఆర్డ్స్‌తో పాటు, పురుషుల కోసం లెమన్ ప్రింట్లు, వింటేజ్ ఫ్లోరల్స్ మరియు సులభమైన సమ్మర్ సిల్హౌట్‌లతో ఆహ్లాదకరమైన వేసవి మూడ్‌ను ఆవిష్కరించింది. స్పోర్ట్స్ కోర్, మహిళల కోసం క్రాప్డ్ ఫిట్స్, ట్యూబ్ టాప్స్ మరియు ఓవర్‌సైజ్డ్ టీ-షర్టుల ద్వారా ఉత్సాహభరితమైన అథ్లెజర్ శైలిని పరిచయం చేయగా, పురుషుల దుస్తులలో పోలోలు, టీ షర్టులు మరియు షార్ట్‌లపై బాస్కెట్‌బాల్-ప్రేరేపిత గ్రాఫిక్స్‌ను ప్రదర్శించారన్నారు. ఆ తర్వాత ఈ ప్రదర్శన కోర్ క్యాజువల్ విభాగానికి మారింది. ఇక్కడ తేలికైన కాటన్ సిల్హౌట్‌లు, ప్రశాంతమైన నీలి రంగులు, స్వచ్ఛమైన తెలుపు రంగులు మరియు రిలాక్స్ టైలరింగ్, అధునాతనమైన రోజువారీ డ్రెస్సింగ్‌ను హైలైట్ చేశాయి. ఈ ప్రదర్శన ఇండో వెస్ట్రన్ ఫ్యూజన్ మూమెంట్‌తో ముగిసిందని చెప్పారు.

# ప్రజలకు చేరువగా కెసిబిఎస్ సేవలు

-చైర్మన్ కోసూరి సత్యనారాయణమూర్తి



**కాకినాడ,మార్చి 24 (వార్తాప్రభ) :** ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. స్థానిక సూర్యకళామందిరం ఆవరణలోని కెవిఆర్కె భవన్‌లో మంగళవారం సాయంత్రం కెసిబిఎస్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చించారు. ఆడిటర్ డిపిఆర్ స్వామి సభ్యుల సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా చైర్మన్ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఖాతాదారుల ఆదరాభిమానాలతో వందేళ్ళకు పైగా చరిత్ర కలిగిన కెసిబిఎస్ మరిన్ని మెరుగైన సేవలందించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఉపాధ్యక్షుడు రెడ్డి వీరరాజేంద్ర కుమార్ మాట్లాడుతూ కెసిబిఎస్ ద్వారా ఋణాల అందజేసే ప్రక్రియతో పాటు అనేక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. సంస్థ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ కోసం వైద్య శిబిరాల నిర్వహణతో పాటు మరెన్నో కార్యక్రమాలకు రూపకల్పన చేసామన్నారు. కెసిబిఎస్ ఉద్యోగులు మరింత కష్టించి పనిచేసి సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కెసిబిఎస్ కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు ఒబిలిశెట్టి బుచ్చిరాజు శివబాలయోగి, ముత్తా మధు, లక్ష్మీప్రసాద లావణ్య, పెద్ద సంఖ్యలో సభ్యులు హాజరయ్యారు. మేనేజర్ తుమ్మల నగేష్ అతిథులను వేదికపైకి ఆహ్వానించి బడ్జెట్ ప్రతిపాదనలను సభ ముందు ఉంచారు.

# అజ్మల్ దుబాయ్ బ్రాండ్ అంబాసిడర్‌గా రణవీర్ సింగ్

- యువర్ అన్ సీన్ పవర్ ప్రచారం ప్రారంభం




**విశాఖపట్నం,మార్చి 24 (వార్తాప్రభ) :** అజ్మల్ దుబాయ్ రణవీర్ సింగ్‌ను తన బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించినట్లు ప్రకటించింది. దీనితో పాటు, యువర్ అన్ సీన్ పవర్ అనే తన తాజా ప్రచారాన్ని ప్రారంభిస్తూ ఒక ధైర్యవంతమైన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. తన తరం యొక్క ప్రముఖ నటుడిగా మరియు అత్యుత్తమ షోమ్యాన్‌గా గుర్తింపు పొందిన రణవీర్ సింగ్, సువాసన ద్వారా వ్యక్తిత్వాన్ని జరుపుకునే బ్రాండ్ తత్వాన్ని అద్భుతంగా ప్రతిబింబిస్తారు. ఈ భాగస్వామ్యం అజ్మల్ యొక్క సంపన్నమైన సుగంధ ద్రవ్య వారసత్వాన్ని, కొత్త తరం ఫ్రాగ్రెన్స్ అభిమానులతో అనుసంధానమయ్యే ఆధునిక స్వరంతో కలిపింది. ఆయన ఖ్యాతికి సరిపోయే స్థాయిలో, ఈ ప్రచారం దేశవ్యాప్తంగా 575కి పైగా పీ వీ ఆర్ స్క్రీన్‌లను ఆక్రమిస్తోంది. యువర్ అన్ సీన్ పవర్ ప్రచారం అజ్మల్ దుబాయ్ యొక్క మూడు ప్రతిష్ఠాత్మక సుగంధాలను ముందుకు తీసుకువస్తుంది, వీటిలో ప్రతి ఒక్కటి ఆధునిక వ్యక్తీకరణలోని ఒక ప్రత్యేక కోణాన్ని ప్రతినిధ్యం వహిస్తుంది. అరిస్టోక్రాట్ అనేది ఓడ్ సువాసనతో కూడిన శ్రద్ధగా రూపొందించిన వుడీ-ఫ్రెష్ పురుష సువాసన, ఇది స్థిరత్వం మరియు లోతును ప్రతిబింబిస్తుంది; ఆరం సమ్మర్ అనేది ఉత్సాహభరితమైన ఫ్రూటీ ఫ్లోరల్ యూనిసెక్స్ సువాసన, ఇది వేడి మరియు సహజమైన ఆకర్షణను వ్యక్తపరుస్తుంది.

# భీమేశ్వరస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు రూ. 2లక్షల 42వేల 360



**గుడివాడ,మార్చి 24 (వార్తాప్రభ) :** స్థానిక బంటుమిల్లిరోడ్‌లో వేంచేసి ఉన్న శ్రీ గంగాపార్వతి సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తులచే సమర్పించిన కానుకలు మ్రొక్కుబడుల హుండీలను లెక్కించినట్లు అలయ కార్యనిర్వాహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలిపారు. మంగళవారం స్థానిక దేవస్థానంలో దేవాదాయ శాఖ తనికిదారు ఉయ్యూరు సుధాకర్ పర్యవేక్షణలో ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తుల సమక్షంలో మూడు నెలల 25 రోజులకు నగదు రూపములో రూ.2,42,360/- అక్షరాల రెండు లక్షల నలభై రెండు వేల మూడు వందల అరవై రూపాయలు ఆదాయంగా వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# మోటూరు గురుకుల పాఠశాలను అకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాము



**గుడివాడ,మార్చి 24 (వార్తాప్రభ) :** గుడివాడ రూరల్ మండలంలోని మోటూరు గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత పాఠశాల వంటగది, మెనూ చాట్ పరిశీలించి, సరుకులు, కూరగాయల నిల్వలు తనిఖీ చేశారు. వంటగది పరిసరాలు అశుభ్ర వాతావరణంలో ఉండటాన్ని గుర్తించి సరి చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. వసతి గృహంలో వంట సిబ్బంది కొరత ఉన్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే రాము వీడియో కాల్ ద్వారా స్థానిక పరిస్థితులను గురుకుల పాఠశాలల డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మురళీకృష్ణకు చూపించారు. వంట సిబ్బందిని నియమించడంతో పాటుగా, పరిసరాలను మెరుగుపరచాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తూ భోజన నాణ్యత, రోజువారి మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ విష్ణుప్రసాద్, పలువురు అధికారులు తనిఖీలో పాల్గొన్నారు.

# పోరాటనగర్ లో 60 మందికి పేదలకు పొజిషన్ సర్టిఫికెట్లు అందజేసిన ఎమ్మెల్యే



**మైలవరం,మార్చి 24 (వార్తాప్రభ) :** మైలవరం మండల పరిధిలోని పోరాటనగర్ గ్రామంలో పేదలు వారు ఉంటున్న స్థలాలకు సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్లు కోసం ఎదురు చూస్తున్నారు.అయితే ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదేశాలతో ఎట్టకేలకు పేదల కల సాకారమైంది.మంగళవారం గ్రామంలో 60 మంది పేదలకు ఎమ్మెల్యే చేతులు మీదుగా పొజిషన్ సర్టిఫికెట్లు అందజేశారు.పొజిషన్ సర్టిఫికెట్లు లేకపోవడంతో చాలా మంది పేదలు పక్కా గృహాల నిర్మాణానికి నోచుకోలేదు. పొజిషన్ సర్టిఫికెట్లు అందజేసిన ఎమ్మెల్యే కి పేదలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నా రు.

## "అక్షర మిత్ర " ఉగాది పురస్కారం అందుకున్న సీనియర్ జర్నలిస్ట్ టి. రమేష్

- ఏనుగు నర్సింహారెడ్డి ఐ ఏ ఎస్ చేతులమీదుగా రవీంద్రభారతి లో ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారం
- ఉగాది పురస్కారం తో భాద్యత మరింత పెరిగింది....
- జర్నలిస్ట్ టి. రమేష్





**కుత్బుల్లాపూర్, మార్చి 24, (వార్తాప్రభ):** విపంచి ఫౌండేషన్ ఉగాది పురస్కారం ను సీనియర్ జర్నలిస్ట్ టి. రమేష్ సోమవారం రవీంద్రభారతి లో జరిగిన కార్యక్రమం లో ఏనుగు నర్సింహారెడ్డి ఐ ఏ ఎస్ చేతులమీదుగా రవీంద్రభారతి లో ప్రముఖుల సమక్షంలో ఉగాది పురస్కారం అందుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక, సాహిత్య, సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలలో కృషి చేస్తున్న విపంచి ఫౌండేషన్ ప్రతీ ఏటా ఇచ్చే ప్రతిష్ఠాత్మక పురస్కారానికి సీనియర్ జర్నలిస్ట్ టి. రమేష్ ని విపంచి ఫౌండేషన్ ప్రత్యేక జూరి కమిటీ ఎంపిక చేసింది. పత్రికా రంగంలో టి రమేష్ చేస్తున్న కృషికి గాను ఈ అవార్డును ప్రకటిస్తున్నామని నిర్వాహకులు చెప్పారు. యాదాద్రి జిల్లా ఆత్మకూరు (ఎం ) కు చెందిన రమేష్ భువనగిరి లోని డిగ్రీ చదువుకున్న సమయం నుండే జర్నలిజం పై ఆసక్తి తో పలు పత్రికలో స్థానిక సమస్యల స్పందిస్తూ సుమారు 30 సంవత్సరాలనుండి సాహిత్య పరిశోధక వ్యాసాలతో తెలుగు భాషా సాహిత్యానికి తనవంతు సేవలు అందిస్తున్నాడని అన్నారు. చిన్న వయస్సులోనే సాహితీ మాగాణంలో చెరగని ముద్రను వేసుకున్నాడని తెలిపారు. జర్నలిస్ట్ టి.రమేష్ నేడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో జర్నలిస్ట్ గా పనిచేస్తున్నారన్నారు. భవిష్యత్ లో మరిన్ని రచనలు చేసి తెలంగాణకు మరింత ఖ్యాతిని తీసుకురావాలని కాంక్షించారు.తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శం.

**గృహ నిర్మాణ పథకంలో ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ.**

**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్.**





**జవహర్ నగర్, మార్చి 24: (వార్తా ప్రభ)**సంక్షేమ పథకాలలో తెలంగాణ రాష్ట్రం దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని, పేదలకు గృహాలను నిర్మించి ఇవ్వడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి వరసలో నిలబడడం అభినందనీయమని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ మదర్ తెరిసా కాలనీ వాస్తవ్యులైన మేడ లతా రాజు లకు ఇటీవలే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం లో భాగంగా ఇంటి నిర్మాణం చేపట్టగా లతా రాజులు ఇటీవలే ఇల్లు నిర్మించుకొని గృహప్రవేశానికి సిద్ధమయ్యారు. ఈ మేరకు గృహప్రవేశానికి జవహర్ నగర్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ తదితరులతో మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీ పథకాలలో భాగంగా ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకానికి జవహర్ నగర్ లో పెద్ద ఎత్తున లబ్ధిదారులు ఎంపికవ్వడం ఆనందంగా ఉందన్నారు. పేద ప్రజలకు నిలయమైన జవహర్ నగర్ లో ప్రభుత్వ పథకాలు ను సద్వినియోగం చేసుకోవడం ముదాబావమన్నారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఐదు లక్షలు సాయం అందించడంతో పేదల బతుకులు మారిపోతాయనటంలో సందేహం లేదన్నారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ ప్రెసిడెంట్ బూడిద వెంకటేష్, హౌసింగ్ ఏఈ శ్రీహరి, భాష పల్లి రమేష్ చారి, యూత్ ప్రెసిడెంట్ మాట్ల వినయ్, రాజు యాదవ్, మేరీ, రవి, భాస్కర్ గౌడ్, కిషోర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ద్రవ్యోల్బణ ప్రభావంపై విస్తృతోపన్యాసం

**మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం**

**నేరేడ్ మెట్ , మార్చి 24,(వార్తా ప్రభ)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మల్కాజిగిరిలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "ఆర్థిక వ్యవస్థపై ద్రవ్యోల్బణ ప్రభావం" అంశంపై విస్తృతోపన్యాస కార్యక్రమం నిర్వహించారు. విభాగ అధ్యాపకులు డాక్టర్ ఎడ్ల ప్రదీప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నారాయణగూడలోని బాబూ జగ్జీవన్ రామ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర ఆచార్యులు కలువల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ద్రవ్యోల్బణం ఏర్పడే కారణాలు, దాని ప్రభావం సామాన్య ప్రజల జీవన విధానంపై ఎలా ఉంటుందో వివరించారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో ధరల పెరుగుదలను నియంత్రించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, వ్యక్తిగతంగా ఖర్చులను నియంత్రించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు

## ప్రత్యేక రైళ్ళు ఏర్పాట్ చేయండి:కొత్తగూడెం వ్యాపారస్థులు

**కొత్తగూడెం రైల్వే స్టేషన్ మేనేజర్ కి వినతి పత్రం అందజేత**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్చి 24 (వార్తా ప్రభ ప్రతినిధి)** వార్త ప్రభ (ప్రతినిధి కొత్తగూడెం,ప్రత్యేక రైళ్ళు ఏర్పాట్ చేయాలని మంగళవారం నియోజకవర్గం వ్యాపారస్థులు కొత్తగూడెం రైల్వేస్టేషన్ మేనేజర్ నీ కలిశారు అనంతరం వారు మాట్లాడుతూ కలియుగ దైవం అయిన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దర్శనార్థం తిరుపతి కి మరియు ప్రఖ్యాతి గాంచిన షిరిడి శ్రీ సాయి బాబా దర్శనార్థం భక్తులు నిత్యం వేలాదిగా జిల్లా నలుమూలల నుండి తరలి వెళుతున్నారని అనుకూలమైన రైళ్లు లేక ప్రయాణ సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు తిరుపతి,షిరిడి వెళ్ళాలి అంటే ఖమ్మం లేదా విజయవాడ వెళ్ళే పరిస్థితి ఏర్పడుతుందని కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి ప్రత్యేక రైళ్ళు ఏర్పాట్ చేస్తే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని రైల్వే కి కూడా లాభాలు బాటలో ఉంటాయి అని,అభివృద్ధి చెందిన జిల్లా పారిశ్రామిక ప్రాంతం కేటిపిఎస్, నవభారత్ ,పవిత్ర పుణ్యక్షేత్రం భద్రాచలం ఇలా అనేక అభివృద్ధిలో ముందంజలో ఉన్న ఈ జిల్లా కి కచ్చితంగా ప్రత్యేక రైళ్ళు ఏర్పాట్ చేయాలని కోరుతూ వ్యాపారస్తులం అందరం కొత్తగూడెం స్టేషన్ మేనేజర్ కి వినతి పత్రం ఇచ్చామని తెలిపారు ఈ కార్యక్రమములో:లక్ష్మ నారాయణ,దుర్గ ప్రసాద్,రాహుల్,లక్ష్మణ్, తిరుపతయ్య,పవన్,రాజేష్, శంకర్,కృష్ణ మూర్తి,చిన్న స్వామి, కాశి,మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు

## పారిశ్రామిక రంగంలో ఎన్టీపీసీ పాత్ర కీలకం!!

- విద్యుత్ ఉత్పత్తితోపాటు కార్మికుల సేఫ్టీకి ప్రాధాన్యత
- ఆధునిక టెక్నాలజీతో వెలుగులు జిమ్ముతున్న మహారత్న కంపెనీ
- మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రతి ఏటా కార్యక్రమాలు
- సిఎస్ఆర్ నిధుల ద్వారా ప్రభావిత గ్రామాల అభివృద్ధి
- ఎన్టీపీసీ ప్రాజెక్ట్ హెడ్ చందన్ కుమార్ సమంత






**పెద్దపల్లి/ ఎన్టీపీసీ: మార్చి 24 (వార్తాప్రభ ప్రతినిధి)**పారిశ్రామిక రంగంలో ఎన్టీపీసీ పాత్ర కీలకం అని ప్రాజెక్ట్ హెడ్ చందన్ కుమార్ సమంత అన్నారు. ఈ మేరకు మంగళవారం జ్యోతిభవన్లో ఏర్పాటుచేసిన వార్షిక మీడియా సమావేశంకు ముఖ్యఅతిథిగా ఈడి హాజరైనారు. జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ గీతంతో పాటు ఎన్టిపిసి గీతాన్ని ఆలపించారు. అనంతరం ఈడి సమంత మాట్లాడుతూ..... నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తితోపాటు కార్మికుల సేఫ్టీకి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఆధునిక టెక్నాలజీతో వెలుగులు జిమ్ముతున్న మహారత్న కంపెనీ దేశానికే తలమానికంగా నిలుస్తున్నది అని హర్షం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రతి ఏటా కార్యక్రమాలు చేపడుతున్నట్లు అందులో భాగంగా ఉచిత కుట్టు శిక్షణ, వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా ప్రభావిత గ్రామాల అభివృద్ధి చేస్తున్నట్లు, రోడ్లు, పారిశుద్ధ్యం, లైటింగ్, తాగునీటి సరఫరాతో పాటుగా మెడికల్ క్యాంపుల ద్వారా ఆరోగ్యాన్ని రక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి కార్మికుడి లక్ష్యం దేశ పరిశ్రమకరంగంలో అత్యంత కీలకమైన కంపెనీని మరింత ముందుకు తీసుకుపోవడం అని తెలిపారు. ఈ వార్షిక మీడియా సమావేశంలో అధికారులు ముకుల్ రాయ్, మనీష్ అగర్వాల్, అభిజిత్ దత్తా, బినోయ్ జోస్, రావత్, బిజోయ్ కుమార్, శాంభవి రాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిరియాల రాఘవరావు జన్మదిన వేడుకలు








**శేరిలింగంపల్లి,మార్చి 24 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రముఖ సామాజిక సేవకులు మిరియాల రాఘవరావు జన్మదిన వేడుకలు చందానగర్లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై భోజన కార్యక్రమంలో పాల్గొని,కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఆనందంగా జరిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ,రాఘవరావు ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ,కుల మతాలకు అతీతంగా సేవలందిస్తున్నారని కొనియాడారు. సమాజ సేవలో ముందుండే ఆయనకు మరెన్నో జన్మదినాలు జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమ నిర్వహణలో చొరవ చూపిన మిరియాల ప్రీతం ప్రశంసలు అందుకున్నారు. యువ నాయకుడిగా ప్రజల పట్ల ఆయన చూపుతున్న సేవాభావం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ పాల్గొని రాఘవరావు సేవలను ప్రశంసించారు. సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, రవీందర్ రావు,సోన్దాస్,అశోక్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, రామ్మోహన్, రఘునందన్ రెడ్డి తదితరులు,మహిళా సంఘాల నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సాయి సుధీర్ కాలేజీలో టిఆర్ ఐఐ ఇంపాక్ట్ ఎస్ డి జి సెంటర్ ప్రారంభం..

**- విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి కొత్త అవకాశాలు..**





**కాప్రా, మార్చి 24 (వార్తా ప్రభ)**హైదరాబాద్ లోని సాయి సుధీర్ డిగ్రీ మరియు పీజీ కాలేజీలో రిస్క్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. టిఆర్ ఐఐ ఇంపాక్ట్ ఎస్ డిజి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ను ఘనంగా ప్రారంభించారు. అకాడెమియా, ఇండస్ట్రీ మరియు ప్రభుత్వ మధ్య సమన్వయంతో విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు ఈ ఇంపాక్ట్ మోడల్ను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టి జి సి హెచ్ ఈ) చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి హాజరై ప్రసంగించారు. తెలంగాణను రైజింగ్ తెలంగాణ 2047 గా, భారతదేశాన్ని "వికసిద్భారత్ 2047"గా తీర్చిదిద్దడంలో యువత కీలక పాత్ర పోషిస్తారని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సెంటర్లు విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రత్యేక అతిథులుగా స్కూల్ ఆఫ్ ఎంట్రప్రెన్యూర్ డెవలప్మెంట్ (రా ఎస్ ఈ డి) డైరెక్టర్ శ్రీ ఎస్. సుబ్బారావు, ఎన్ ఐ--ఎమ్మెస్ ఎంఇ ప్రతినిధులు పాల్గొన్నారు. ఎంట్రప్రెన్యూర్షిప్ అభివృద్ధి ద్వారా స్వయం ఉపాధి అవకాశాలను విస్తృతంగా సృష్టించ వచ్చని వారు తెలిపారు. రిస్క్ హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ డా. నాగేంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాక్టికల్ జ్ఞానం, ఇన్నోవేషన్, స్టార్టప్ అభివృద్ధిపై ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. ఎస్ డి జి 2030 లక్ష్యాలకు తోడ్పడాలని రిస్క్ హెల్త్ ఫౌండేషన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. కాలేజీ చైర్మన్ డా. ఉషా రాణి, ప్రిన్సిపాల్ డా. పార్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**హుస్నాబాద్ మార్చి 24 (వార్తా ప్రభ):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని కార్మికులు ఎన్నుకున్నారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షుడిగా కౌన్సిలర్ గాదపాక రవీందర్ ను ఎన్నుకున్నారు. సిఐటియు ఆధ్వర్యంలో ఏర్పడిన హుస్నాబాద్ నూతన మున్సిపాలిటీ కార్మిక సంఘం కార్యవర్గానికి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ కార్మికుల సేవలు ఎనలేనివని కౌన్సిలర్, కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు గాదపాక రవీందర్ అన్నారు. ఎన్నో ఏళ్లుగా వంశపారంపర్యంగా మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## దేశ అభివృద్ధికి, ప్రజల సంక్షేమం కోసం బిజెపి సేవలు బేష్

**బిజెపిలో చేరిన పలువురికి ఆహ్వానం పలికిన రాష్ట్ర నేత రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,మార్చి 24 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆధ్వర్యంలో మసీద్ బండలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు విజయ్, ప్రకాష్,రవి కుమార్ యాదవ్లను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను విశ్వసించి బీజేపీలో చేరడం సంతోషకరమని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలపరచడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ,దేశ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం బీజేపీ చేస్తున్న సేవలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు కట్టుబడి పనిచేస్తూ,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్ ముదిరాజ్, గుండె గణేష్ ముదిరాజ్, సారా రాము, గుండె సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

**జీవితాన్ని కాపాడుకోండి.**

**- విద్యార్థులకు జగద్గిరిగుట్ట సీఐ వెంకటేష్ సూచనలు**






**కూకట్ పల్లి, మార్చ్4(వార్తాప్రభ):** మత్తు పదార్థాల బారిన పడితే భవిష్యత్తు నాశనం అవుతుందని, చిన్ననాటి నుంచే వాటి పట్ల అవగాహన కలిగి ఉండాలని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ విద్యార్థులకు సూచించారు. స్థానిక రాజీవ్ గృహకల్పలోని సంస్కృతి పాఠశాలలో జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్పై అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ వెంకటేష్ మాట్లాడుతూ,తెలియని వయసులో కొందరు మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీపం కాలుతుందని తెలిసి ఎవరూ తాకరు అదే విధంగా మత్తు పదార్థాల జోలికి కూడా పోకూడదుఅని విద్యార్థులకు స్పష్టంగా సూచించారు. సమాజంలో నకిలీ వస్తువులు ఎలా అందుబాటులో ఉన్నాయో,అదే విధంగా మత్తు పదార్థాలు కూడా సులభంగా లభిస్తున్నాయని తెలిపారు. అయితే వాటిని అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. యువత మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాలికలు ప్రతి విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. తెలిసినవారైనా, తెలియని వారైనా అనుచితంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. బాలికల రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ప్రభావానికి లోనుకాకుండా, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన మార్గంలో సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని సీఐ వెంకటేష్ విద్యార్థులకు హితవు పలికారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించి, ఎవరైనా ప్రమాదంలో ఉంటే వారికి సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు,కానిస్టేబుళ్లు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేడుకగా రంజాన్ ఈద్ మిలాప్




**మల్కాజిగిరి మార్చి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి):** రంజాన్ పండగ ముగింపు కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి మసీదులో సోమవారం నిర్వహించినఈద్ మిలాప్ కార్యక్రమం వేడుకగా సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమం ఆత్మీయంగా సాగింది. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, ఎస్ఐ శ్రీనివాస్, భారాసనాయకుడు చిన్నాయాదవ్, విశ్రాంత హెచ్ఎం హనుమయ్య. మసీదుకమిటీ సభ్యులు అహ్మద్, కరీముల్లా, అజీజ్ అహ్మద్, బాబా, అజహర్, అల్తాఫ్, అక్బర్, ముష్తాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## పెరుగుతున్న సీట్లు.. కూటమికి ప్లస్.....వైసీపీకి ?

దేశమంతా లోక్ సభ అసెంబ్లీలకు సీట్లు పెరగనున్నాయి. ఇవి అప్పటికి ఉన్న సంఖ్యలో సగం అన్న మాట. ఈ లెక్క తీసుకుంటే ఏపీలో దాదాపుగా 269 దాకా అసెంబ్లీ సీట్లు 38 దాకా ఎంపీ సీట్లు పెరగనున్నాయి. అయితే ఈ పెరుగుతున్న సీట్లతో ఎవరికి రాజకీయ లాభం అన్న చర్చకు తెర లేస్తోంది. అధికమవుతున్న సీట్లతో చాలా మందికి ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా పోటీ చేసే చాన్స్ వస్తుంది. ఆ విధంగా అనేక మంది ఆశలు తీరుతాయి. ఈ విధంగా చూస్తే ఏపీలో ఒక విధంగా రాజకీయ కోలాటం మొదలవుతుందని చెప్పక తప్పదు.అధికంగా సీట్లు పెరగడం కూటమికి ప్లస్ పాయింట్లు అని అంటున్నారు. ఎలాగంటే కూటమిలో మూడు పార్టీలు ఉన్నాయి. టీడీపీ జనసేన బీజేపీ మొత్తం 175 సీట్లను ఎంతో జాగ్రత్తగా 2024 ఎన్నికల్లో సర్దుకుని పోటీ చేశాయి. ఆ విధంగా చూస్తే ఆశావహులు మూడు పార్టీలలో ఎంతో మంది మిగిలిపోయారు. టీడీపీలో అయితే త్యాగరాజులకు కొదవ లేదు, జనసేనలో అనేక మంది తమ పార్టీ గెలిస్తే చాలు అని తగ్గారు, బీజేపీలో అదే పరిస్థితి. ఇపుడు. ఏకంగా కొత్తగా మరో 87 దాకా సీట్లు అసెంబ్లీకి పెరగబోతున్నాయి అంటే కచ్చితంగా అది కూటమికి ప్లస్ పాయింట్ అని అంటున్నారు.కొత్తగా సీట్ల పెరుగుదలతో కూటమిలోని పార్టీలు మరింత బలంగా ఐక్యంగా ముందుకు వస్తాయి. ఒకరికి ఒకరితో పోటీ లేకుండా అంతా సహకరించుకునే చాన్స్ ఉంటుంది. అలాగే జనసేన కోరుకున్న యాభై సీట్లు దక్కవచ్చు, బీజేపీకి 20 దాకా సీట్లు లభించవచ్చు. ఇక 200 దాకా సీట్లలో టీడీపీ పోటీ చేసేందుకు వెసులుబాటు ఉంటుంది. 175 సీట్లలోనే 164 సీట్లు సాధించిన కూటమి 269లో మ్యాజిక్ ఫిగర్ 135 సీట్లను ఈజీగా సాధించేందుకు ఎంతో వీలు అవుతుంది అని అంటున్నారు. రెట్టించిన ఉత్సాహంతో కూటమి దూసుకుని వచ్చేందుకు ఈ పరిణామాలు దోహదపడతాయని విశ్లేషిస్తున్నారు.ఇక కూటమి అధికారంలో ఉండడంతో పునర్ విభజన సైతం తమకు అనుకూలంగా ఉండేలా చేసుకునే వీలు ఉంటుంది. అదే సమయంలో ప్రత్యర్ధి బలాలు ఉన్న చోట వ్యూహాత్మకంగా సీట్లను తగ్గించేందుకు చాన్స్ ఉంటుంది. ఇవన్నీ రాజకీయ వ్యూహాలుగానే చూడాలి. దాంతో వైసీపీకి ఈ పరిణామాలు కొంత ఇబ్బందికరంగా ఉండొచ్చు అని అంటున్నారు. అలాగే మహిళా సీట్లు, రిజర్వుడు సీట్ల విషయంలో అధికార పార్టీ చెప్పినట్లుగానే జరుగుతుంది కాబట్టి విపక్ష వైసీపీకి ఇది ఒక సవాల్ గా మారుతుందని అంటున్నారు.ఇవన్నీ పక్కన పెడితే వైసీపీకి అసలైన సమస్యలు పెరిగిన సీట్లతోనే అని అంటున్నారు. ఒంటరిగా పోటీ చేసే వైసీపీకి మొత్తం 269 ఎమ్మెల్యే 38 ఎంపీ అభ్యర్ధులను నిలబెట్టడం ఒక సవాల్ అవుతుందని అంటున్నారు. ఎవరో ఒకరికి టికెట్ ఇవ్వడం కాదు గెలుపు గుర్రాల కోసం వేట అన్నదే పెద్ద ఇష్యూ అవుతుందని చెబుతున్నారు. ఇప్పటికి అయితే చాలా మంది పార్టీని వీడిపోయారు. దాంతో ఉన్న సీట్లలోనే సమర్ధ నేతల కరవు ఉందని అంటున్నారు. దానికి తోడు మహిళా రిజర్వేషన్ల పేరుతో 86 మంది దాకా ఎంపిక చేసి ఇవ్వడం అంటే అది కూడా చాలా ఆలోచించాల్సిన విషయంగా ఉంటుంది అంటున్నారు. ఏది ఏమైనా ఇప్పటి నుంచే వైసీపీ అలెర్ట్ అయితేనే తప్ప ఈ పెరిగిన సీట్లలో కూటమితో బలంగా ఢీ కొట్టడానికి అవకాశం ఉండదని అంటున్నారు.

## అమెరికా విడుదల చేసిన మ్యాప్‌పై పాక్ గగ్గోలు..



భారత్‌తో ట్రేడ్‌డీల్‌కు అంగీకారం కుదిరిన వేళ.. అమెరికా వాణిజ్య ప్రతినిధి భారత్ మ్యాప్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ గగ్గోలు పెట్టింది. చివరకు అగ్రరాజ్య అధికారులకు నచ్చజెప్పి ఆ మ్యాప్‌ను తొలగించేలా చేశారు. కశ్మీర్‌లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ (ఘుఎఅఘుఅ) చట్ట విరుద్ధంగా ఆక్రమించింది. కశ్మీర్‌ను జీవనాడిగా చెప్తూ.. ఉగ్ర వాదాన్ని ఎగదోస్తోంది. ఇలాంటి సమయంలో దాయాది పేర్కొంటున్నట్టుగా కాకుండా.. భారత్ మ్యాప్ ఉన్నది ఉన్నట్టుగా అమెరికా షేర్ చేసింది. దీన్నిచూసి తట్టుకోలేకపోయిన పాకిస్థాన్.. అమెరికా అధికారులను ఒప్పించి, దాన్ని తొలగిం చాలని ప్రాధేయపడటంతో వారు దానిని తొలగించారు.

## అమ్మ మహో కావ్యము



మాతృమూర్తి జగతిలో
ముందడుగే ప్రగతిలో
అమ్మ కోయిల రాగము
గృహమున అరుణోదయము
పిల్లలకు కల్పవృక్షము
ఉన్న చోట దేవాలయము
అమ్మ ఋణం తీరనిది
ఆమె సేవలు మరువనివి
మనసేమో నవనీతము
మధురమైన సంగీతము
తల్లి లేని సదనంలో
ఎండమావి ఆనందము
చూస్తే కుటుంబంలో
అమావాస్య ఆగమనము
అమ్మే మహా కావ్యము
సృష్టిలోనే అదృష్టము
ఎన్నో జన్మల బంధము
ఉంటేనే ఆ పుణ్యము
అమ్మలాంటి త్యాగమూర్తి
ఎక్కడైనా ఉండునా!
కుటుంబానికి ఘన కీర్తి
ఆమె లేక వచ్చునా!
ఇంటిలో వెలుగు దీపము
చూడగా ప్రేమ రూపము

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు, ఎమ్మిగనూరు, సెల్ :9966414580

# పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీకి అగ్రస్థానమే లక్ష్యం

● రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టులను త్వరితగతి పూర్తి చేయండి ● పెట్టుబడిదారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



**అమరావతి: మార్చి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెట్టిన పారిశ్రామికవేత్తల ప్రాజెక్టుల అమలుపై ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన ఈ సమావేశంలో బ్రూక్ ఫీల్డ్-యాక్సిస్ ప్రతినిధులు, నెడ్‌క్యాప్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణ దశలో ఉన్న పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల పురోగతి గురించి మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా త్వరితగతిన పూర్తి చేసి, కమిషన్ చేసే దిశగా పెట్టుబడిదారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అమలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను తక్షణమే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చిన మంత్రి, అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు, ఇతర అనుమతుల విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని అమలు చేస్తూ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు దేశానికి ఆదర్శంగా నిలువనున్నాయని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిలో దేశంలో అగ్రస్థానానికి చేరుకునే అవకాశముందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్తులో రాష్ట్రాన్ని "బ్యాటరీ స్టోరేజ్ క్యాపిటల్"గా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని అధికారులకు గుర్తు చేశారు. పునరుత్పాదక విద్యుత్ రంగ అభివృద్ధితో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పిన మంత్రి గొట్టిపాటి... ఇక పై ప్రాజెక్టుల అమలు, పురోగతిపై ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ ఉన్నతాధికారులు, వివిధ పునరుత్పాదక విద్యుత్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా..

**ప్రజా దర్బార్‌లో సమస్యలకు తక్షణ పరిష్కారం**
**ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్**



**రామచంద్రపురం మార్చి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజాభిమానాన్ని చాటింది. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా మంత్రికి తెలియజేశారు. ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగ పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు కోరుతూ మొత్తం 168 అర్జీలు అందాయి. ప్రతి వినతిపత్రాన్ని శ్రద్ధగా స్వీకరించిన మంత్రి, సమస్యలను అర్థం చేసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల సమస్యలపై ఎటువంటి ఆలస్యం సహించబోమని స్పష్టం చేస్తూ, పరిష్కారం దిశగా వేగంగా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండటం తన ప్రాథమిక బాధ్యత అని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు.ప్రజలతో మమేకమై వారి సమస్యలను దగ్గరగా తెలుసుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజలకు నమ్మకాన్ని కలిగించే వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, కూటమి పార్టీ నాయకులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి

**సూర్యాంధ్ర ప్రగతి రథాల ద్వారా ప్రచారం కల్పించాలి**
**- తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామోహన్**



**విజయవాడ తూర్పు,మార్చి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సౌరశక్తి వినియోగంపై ప్రజలల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రతి ఇంట్లో సూర్యఘర్ వెలుగులు నింపేందుకు పీఎం సూర్యఘర్ పథకంపై ప్రజల్లో అవగాహనకు సూర్యాంధ్ర ప్రగతి రథాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని విజయవాడ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. నేషనల్ సోలార్ ఎనర్జీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈఎఫ్ఐ), నెడ్ క్యాప్ సంయుక్త ఆధ్వర్యంలో సూర్యాంధ్ర ప్రగతి రథాలను విజయవాడ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మంగళవారం అశోక్ నగర్ లోని తన క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేకమైన కార్యక్రమం 'పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన' అని, ప్రతి ఇంటి పైన సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే అతి తక్కువ ఖర్చుతో మనం ఉచిత విద్యుత్ పొందే అవకాశం ఉందన్నారు. మనకు అయ్యే ఖర్చు సుమారు 4 నుండి 6 ఏళ్లలో కరెంట్ బిల్లుల ఆదా ద్వారా తిరిగి వచ్చేస్తుందన్నారు. అనంతరం 20 ఏళ్ల పాటు మనం ఉచితంగా విద్యుత్ పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ రోజున ఏ ఇంటికి వెళ్లినా కరెంట్ బిల్లు ప్రధానమైన భారంగా మారుతోందన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు విద్యుత్ కొనుగోలుకు వేల కోట్లు ఖర్చు చేస్తున్నాయన్నారు. ప్రకృతి నుంచి, సూర్యుడి నుంచి శక్తిని గ్రహించి సోలార్ ప్లేట్ల ద్వారా ఎనర్జీని ఇచ్చే గొప్ప కార్యక్రమం ఇది అని అన్నారు. దీనివల్ల కాలుష్యం కూడా ఉండదన్నారు. విద్యుత్ ప్లాంట్ల వల్ల బొగ్గు పొగ వల్ల వచ్చే కాలుష్యం మన ఊపిరితిత్తులపై ఎంత ప్రభావం చూపుతుందో మనం ఆలోచించుకోవాలన్నారు. ఈ పథకంలో క్రింద ప్రభుత్వం పలు సబ్సిడీలను అందిస్తోందన్నారు. ?70 వేల నుండి ?80 వేల వరకు ఖర్చయ్యే ప్లాంట్‌పై ?30,000 సబ్సిడీ ఉంటుందన్నారు.షెడ్యూల్ కులాలు తెగల వర్గాలకు నూరు శాతం సబ్సిడీ ఇస్తున్నారన్నారు. వారికి ఒక్క పైసా ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ పొందే అవకాశం ఉందన్నారు. బీసీలతో పాటు అందరికీ ఇందులో సబ్సిడీలు వర్తిస్తాయన్నారు.

**వ్యక్తిగతంగా లబ్ది పొందా...ప్రజా ప్రతినిధిగా నా అనుభవం** తన వ్యక్తిగత అనుభవానికి వస్తే తనకు గతంలో నెలకు వేల రూపాయల విద్యుత్ బిల్లు చెల్లించేవాడినని, సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకున్నాక ఇప్పుడు ?4,000 నుండి ?5,000 వరకు బిల్లు తగ్గిందన్నారు. ఇందుకు సుమారు ?6 లక్షలు వరకు ఖర్చు చేశానన్నారు. దీనివల్ల నెలకు ?18,000 చొప్పున ఏడాదికి లక్షకు పైగా ఆదా అవుతోందన్నారు. ఇలా మూడు నుండి నాలుగు సంవత్సరాలలో నేను పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చేస్తుందన్నారు.నేను వ్యక్తిగతంగా లబ్ధి పొందాను కాబట్టి, ఒక శాసనసభ్యునిగా, ప్రజా ప్రతినిధిగా అందరూ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుని లబ్ధి పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.ఎన్ఎస్ఈఎఫ్ఐ సీఈవో సుబ్రహ్మణ్యం పులిపాక మాట్లాడుతూ... సూర్యాంధ్ర ప్రచార ప్రగతి రథాల ద్వారా పీఎం సూర్యఘర్ పథకం ప్రయోజనాలు, దరఖాస్తు విధానం, సబ్సిడీ వివరాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి సీహెచ్ ఉదయ్, నెడ్ కాప్ డెవలప్మెంట్ ఆఫీసర్ మౌలాలి పాల్గొన్నారు.

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై ట్రంప్ ప్రశంసలు



వాషింగ్టన్ : భారతదేశంతో కుదిరిన వాణిజ్య ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'చారిత్రాత్మకం'గా అభివర్ణించారు. అమెరికా బొగ్గు ఎగుమతులను గణనీయంగా పెంచే దిశగా జపాన్, కొరియా, భారతదేశం తదితర దేశాలతో కీలక ఒప్పందాలు కుదిరాయని తెలిపారు. 'ఛాంపియన్ ఆఫ్ కోల్' కార్యక్రమంలో మాట్లాడిన ట్రంప్, "మా నాయకత్వంలో అమెరికా భారీ ఇంధన ఎగుమతిదారుగా మారుతోంది. ప్రపంచవ్యాప్తంగా మా బొగ్గు అత్యుత్తమ నాణ్యత కలిగి ఉంది," అని అన్నారు. గత వారం అమెరికా-భారత్ మధ్య వాణిజ్యంపై తాత్కాలిక ఒప్పందానికి మార్గదర్శకాలను సిద్ధంచేశారు. ఈ మార్గ దర్శకాల ప్రకారం భారత్ అనేక అమెరికా యొక్క పారిశ్రామిక వస్తువులు, ఆహార మరియు వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలను తగ్గించడానికి లేదా తొలగించడానికి అంగీకరించింది. అలాగే రాబోయే ఐదు సంవత్సరాల్లో సుమారు 500 బిలియన్ల విలువైన అమెరికన్ ఉత్పత్తులను కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది.

ఇందులో ఇంధన ఉత్పత్తులు, విమానాలు మరియు విమాన భాగాలు, విలువైన లోహాలు, సాంకేతిక ఉత్పత్తులు, కోకింగ్ బొగ్గు తదితర అంశాలు ఉన్నాయి. ఫిబ్రవరి 6న విడుదలైన సంయుక్త ప్రకటనలో ఈ ఒప్పందం పరస్పర ప్రయోజనకర వాణిజ్యాన్ని ప్రోత్సహించడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఫిబ్రవరి 13, 2025న ట్రంప్ మరియు భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన విస్తృత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ) చర్చలకు ఈ మార్గదర్శకాలు మరింత బలం చేకూర్చు తున్నాయని అధికారులు తెలిపారు. అదనపు మార్కెట్ యాక్సెస్, సరఫరా గొలుసుల స్థిరత్వం వంటి అంశాలపై రెండు దేశాలు ముందుకు సాగనున్నాయి.

## యూ.టీ.ఎఫ్ నియోజకవర్గ స్థాయి నిరాహార దీక్ష జయప్రదం



**గిద్దలూరు, మార్చి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యూటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు పి ఆర్ సి కమిషన్ ను వెంటనే నియమించాలని, ఐ.ఆర్ 29 శాతాన్ని ప్రకటించాలని, పాత డిఏ బకాయిలు చెల్లించాలని, ఆర్థిక బకాయిలన్నింటినీ వెంటనే చెల్లించాలని, ఓ పి ఎస్ విధానాన్ని అమలు పరచాలని తదితర డిమాండ్స్ ను నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న రణభేరి 3.వా కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు నియోజకవర్గ స్థాయిలో మంగళవారం ఉపాధ్యాయులు నిరాహార దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఐ.వి.రామిరెడ్డి,రాష్ట్ర కౌన్సిలర్ పి.రమణారెడ్డి, జిల్లా మహిళా కార్యదర్శి వి.మాధవి, జిల్లా ఆడిట్ మెంబర్ యస్.శ్రీనివాసులు, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఆవుల రాజు, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు ,కంభం, అర్ధవీడు,బి.పేట మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొని నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగ సంఘ జిల్లా అధ్యక్షులు జి. రవీంద్రనాథ్ రెడ్డి, సంఘ బాధ్యులు సత్యనారాయణ రెడ్డి, బి.పాండు, భాస్కర్ రెడ్డి,సి.ఐ.టీ.యూ జిల్లా అధ్యక్షులు ఆవులయ్య తదితరులు పాల్గొని సంఘీభావం ప్రకటించడమైనది.

## సాయిరామ్ థియేటర్ ని తనిఖీ చేసిన పశ్చిమ తహసీల్దార్ రిబ్కా రాణి



**విజయవాడ పశ్చిమ మార్చి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజగవర్గంలో విజయవాడ పశ్చిమ తహశీల్దార్ డి.రిభ్కా రాణి మంగళవారం 46 డివిజన్‌లో సాయిరాం థియేటర్‌లో నీ తనిఖీలు నిర్వహించారు. సినిమా థియేటర్ లో ఆహార పదార్ధాలు గడువు తేదీలు, నిబంధనలు ధరలు, వాటర్ బాటిల్స్ గడువు తేదీలు సీటింగ్ సామర్థ్యం, ఆహార భద్రత, అగ్నిమాపక భద్రత, పారిశుధ్యం నిర్వహణ తదితర అంశాలపై అరా తీశారు.తినుబండారాలు తాజాగా ఉండాలని థియేటర్ పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా వుండాలని థియేటర్ యజమానులకు సూచించారు...ఈ కరిక్రమంలో విజయవాడ పశ్చిమ తహశీల్దార్ డి.రిబ్కా రాణి ,సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుతో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ భేటీ

**ఏపీలో సినిమా షూటింగ్‌లు, ఫిలిం ప్రొడక్షన్ అంశాలపై చర్చ**



**అమరావతి, మార్చి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి ఇద్దరి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రంలో సినిమా రంగానికి సంబంధించి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు సంజయ్ దత్ ముఖ్యమంత్రికి వివరించారు. సినిమా షూటింగ్‌లకు ఏపీని కేంద్రంగా చేయాలన్న ప్రభుత్వ ఆలోచనలు, ఉన్న అవకాశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఫిలిం స్టూడియోలు, ఇతర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ పరంగా ప్రణాళికలు ఉన్నామని సంజయ్ దత్‌కు ముఖ్యమంత్రి వివరించారు. తద్వారా సినిమా, వినోద రంగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు కలిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ముఖ్యమంత్రి సంజయ్ దత్‌ను కోరారు.

## క్షయ నిర్మూలనకు వందరోజుల కార్యక్రమం

**విజయనగరం, మార్చి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి):** జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన క్షయ వందరోజుల కార్య క్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయడానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసు కుంటు న్నట్లు షతీఎంహెఒ డాక్టర్ జీవనరాణి తెలిపారు. ఈ కార్యక్రమంపై అవగాహన కల్పిం చేందుకు సోమవారం తమ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్షయను పూర్తిగా నిర్మూలిం చేందుకు ముందస్తు గుర్తింపు, సమయానికి చికిత్స, పర్యవేక్షణ చాలా ముఖ్యమని చెప్పారు. 'క్షయ వందరోజుల కార్యక్రమం'లో భాగంగా జిల్లాలో అనుమానిత రోగులను గుర్తించి, వారికి తక్షణ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం మార్చి 24 నుంచి వంద రోజుల కార్యక్రమం నిర్వహిస్తా మన్నారు. జిల్లాలో 2019 నుంచి 98,735 పరీక్షలు చేయగా 1289 పాజిటివ్ కేసులు వచ్చాయని, వాటిని తగ్గించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇంతవరకు కొన్ని గ్రామాలలో పూర్తిగా క్షయ లేదని కేంద్రం నిర్ధారించిందని చెప్పారు.

# కృష్ణాజిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

## ఎంవిఐ లోకనాథ్ నివాసం, కార్యాలయం లో కీలక పత్రాలు స్వాధీనం.

**మచిలీపట్నం మార్చి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అవినీతికి నిలయంగా మారిన కృష్ణా జిల్లా రవాణా శాఖపై ఏసీబీ అధికారులు ఉక్కుపాదం మోపారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన గుంటూరు ఏసీబీ పరిశీలకులు అంబటి మన్మధరావు బృందం, మచిలీపట్నం మోటారు వాహనాల తనిఖీ అధికారి ( ఎం వి ఐ) పి. లోకనాథ ప్రసాద్ అక్రమ సామ్రాజ్యాన్ని బట్టబయలు చేసింది. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారనే అభియోగంపై మంగళవారం ఉదయం నుండే విజయవాడలోని ఆయన నివాసం, బందరులోని కార్యాలయంపై ఏకకాలంలో దాడులు నిర్వహించి కలకలం సృష్టించారు. ? ?చాలా కాలంగా మచిలీపట్నం రవాణా శాఖ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై ఏసీబీ నిఘా పెట్టింది. ముఖ్యంగా లైసెన్సుల జారీ, వాహనాల ఫిట్‌నెస్, ఆకస్మిక తనిఖీల పేరుతో వాహనదారుల నుండి



అందినకాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్టీవో శ్రీనివాసు, బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్ నాయక్, సోనీ ప్రియా, నారాయణస్వామిల పనితీరుపై కూడా ఆరోపణలు ఉన్నప్పటికీ, ప్రధానంగా లోకనాథ ప్రసాద్‌పై వచ్చిన పక్కా ఫిర్యాదులతో అధికారులు గురిపెట్టారు.?విజయవాడలో నివాసం ఉంటూ ప్రతిరోజూ బందరు డ్యూటీకి వచ్చే లోకనాథ్, తన ఉద్యోగంను అడ్డం పెట్టుకుని అక్రమార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఏసీబీ ప్రాథమిక విచారణ లో తేలింది. ఆయన సంపాదనకు, ఆస్తులకు పొంతన లేకపోవడంతో నివాసంలో కార్యాలయంలో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఎంట్రీ ఇవ్వడంతో మిగిలిన సిబ్బంది హడలెత్తిపోయారు.?రికార్డుల జల్లెడ లైసెన్సుల జారీలో జరిగిన అవకతవకలు, ఏజెంట్ల ప్రమేయంపై అధికారులు ఆరా తీశారు. ప్రజలను ఇబ్బంది పెట్టి అక్రమాలకు పాల్పడే ఏ అధికారిని వదిలే ప్రసక్తే లేదని ఏసీబీ వర్గాలు స్పష్టం చేశాయి.? ఈ సందర్భంగా ఏసీబీ అధికారి అంబటి మన్మధరావు మీడియాతో మాట్లాడుతూ కృష్ణాజిల్లా డి టి వో ఆఫీస్ లో పనిచేస్తున్న మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లోక్ నాథ్ ఆదాయానికి మించిన ఆస్తులు సంపాదించారని ఆరోపణలు రావడంతో లోక్నాథం పై కేసు నమోదు చేసి ఏకకాలంగా విజయవాడలో నివాసం ఉంటున్న ఇంట్లోనూ వాళ్ల బంధువుల నివాసంలోనూ ఆఫీసులో తనిఖీ చేయడం జరిగిందన్నారు.

## పోలీస్ స్టేషన్ లలో రికార్డులు తనిఖీ చేసిన ఐజిపి అశోక్ కుమార్.



**మచిలీపట్నం మార్చి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లా మచిలీపట్నంలో వివిధ పోలీసు స్టేషన్లను మంగళవారం తనిఖీ చేసిన ఏలూరు రేంజ్ ఐజీపీ అశోక్ కుమార్. మచిలీపట్నం నగరంలోని పోలీస్ స్టేషన్లలో రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, క్రైమ్, మహిళలపై దాడుల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. ఎస్పీ పి. విద్యాసాగర్ నేతృత్వంలో గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం క్రైమ్ రేటు గణనీయంగా తగ్గిందన్నారు. రౌడీషీటర్లపై స్పెషల్ నిఘా కొనసాగుతోందని స్పష్టం చేశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే రౌడీలు, డెకాయిడ్స్ లకు కఠిన చర్యలు తప్పదు అన్నారు. పదే పదే నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ అమలు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఐజీపీ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఐజీపీతో పాటు ఎస్పీ పి. విద్యాసాగర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పుస్తకాలు పంపిణీ చేసిన నవకాంతి సొసైటీ.



**మచిలీపట్నం మార్చి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సమాజ సేవలో ముందుండే నవ కాంతి సొసైటీ పేద విద్యార్థులకు సహాయం అందించే కార్యక్రమం మంగళవారం మచిలీపట్నం నోబుల్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. సొసైటీ సభ్యులు ఆర్థికంగా వెనుకబడిన 50 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అలాగే 90 మంది ఎవిలిన్ ప్రాజెక్ట్ హాస్టల్ పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, నోట్‌బుక్స్, స్టేషనరీ సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని, పేద విద్యార్థులు చదువులో ముందుకు రావడానికి తమవంతు సహాయం కొనసాగిస్తామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు నవ కాంతి సొసైటీ సేవలను ప్రశంసించారు. సమాజంలో ఉన్న దాతలు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలకు సహకరించాలని పిలుపునిచ్చారు. లబ్ధి పొందిన విద్యార్థులు సొసైటీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ సహాయం తమకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరితిత్తులను సంరక్షించుకోవాలి



**పోడూరు:మార్చి 24 (వార్తా ప్రభ ప్రతినిధి)**పోడూరు మండలం చింతలగరువు పాఠశాలలో మంగళవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవంని హెడ్మాస్టర్ కొల్లాబత్తుల సూర్య కుమార్ అధ్యక్షతన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా యం.యల్.హెచ్.పి మేడిది అనిత టి.బి వ్యాధిని గురించి వ్యాధి నిర్మూలన గురించిన అవగాహన కల్పించారు.1882 మార్చి 24 న క్షయ వ్యాధికి కారణమైన మైకోబాక్టీరియా ట్యుబర్క్యులాసిస్ ని రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త కనుగొన్నాడని అందుకే ఈ రోజుని ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవంగా జరుపుతున్నమని సూర్య కుమార్ అన్నారు. అనంతరం సమీప ప్రాంతంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ మంద నిర్మల కుమారి, కడలి వెంకటేశ్వరమ్మ, దొమ్మేటి వెంకటేశ్వర రావు, డి. నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కలలు కనండి, సాకారం చేసుకోండి

- కెయూ ఉపకులపతి ఆచార్య కె. రాంజీ.
- జెవివి ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ సదస్సు
- దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్సీ కెఎస్



**మచిలీపట్నం మార్చి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భవిష్యత్ కు బంగారు బాట వేసుకునేందుకు విద్యార్థులు కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు కష్టపడాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ పేర్కొన్నారు. మంగళవారం కృష్ణా విశ్వవిద్యాలయం, జన విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యములో కెరీర్ గైడెన్స్, పోటీ పరీక్షలకు సన్నద్ధం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో తరగతి గదిలో నేర్చుకునే పాఠాలు తో పాటు వ్యక్తిగత నైపుణ్యాన్ని పెంచుకుంటేనే అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ శక్తి సామర్థ్యాలు తెలుసుకుని ఆ మేరకు ప్రయత్నించాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలండర్ ద్వారా తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలన్నారు. డిగ్రీ విద్యార్హత తో గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాలకు దరఖాస్తుచేసుకుని, ప్రణాళికా బద్ధంగా సిద్ధపడితే విజయం సాధించవచ్చన్నారు. జిల్లా స్థాయి పోస్టులు, మండల స్థాయి పోస్టులు సాధిస్తే పేద ప్రజలకు ఎంతో సేవచేయవచ్చన్నారు.విశ్వవిద్యాలయ ట్రైనింగ్, ప్లేస్మెంట్ విభాగం డైరెక్టర్ డాక్టర్ కిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి. బసవేశ్వరరావు, ట్రైనింగ్, ప్లేస్మెంట్ విభాగం సమన్వయకర్త ఆచార్య వైకె సుందరకృష్ణ, ఎస్ ఎఫ్ ఐ నేతలు రవి, పూజిత లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి, అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడిఓ.





**పెనుగంచిప్రోలు, మార్చి 24( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జీ. శ్రీను మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి మరియు అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. మొదటిగా పెనుగంచిప్రోలు ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎంపీడీవో జి శ్రీను , వైద్య సేవల నిర్వహణ, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత, శుభ్రత తదితర అంశాలను సమీక్షించారు. రోగులకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకొని, అవసరమైన సౌకర్యాలు మెరుగుపర్చాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.తదుపరి అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, చిన్నారులకు అందుతున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ కార్యకలాపాలు, హాజరు నమోదు వంటి అంశాలను తనిఖీ చేశారు. పిల్లల ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో. జి శ్రీను .మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలు ప్రజలకు సమర్థవంతంగా అందేలా అధికారులు కృషి చేయాలని, లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని తెలిపారు.

# బంగ్లా పీఠంపై 'డార్క్ ప్రిన్స్'.. భారత్‌తో స్నేహమా? రణమా?



బంగ్లాదేశ్‌లో దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ అధికారం చేజిక్కించుకుంది. తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మూడొంతుల మెజార్టీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. 60 ఏళ్ల తారిఖ్ రహ్మాన్ తదుపరి ప్రధానిగా దేశ పగ్గాలు అందుకోనున్నారు. ఒకప్పుడు విమర్శకుల చేత 'డార్క్ ప్రిన్స్'గా మాటలు పడిన రహ్మాన్ (ఖుతీఅనబవ ఘప్త్రఘిఅ)కు ఈ విజయం ఓ కొత్త ఆరంభమే. మరి ఆయన గెలుపు భారత్‌కు లాభమేనా? రహ్మాన్ రాక మనకు ఏ మేరకు ఉపయోగ పడనుంది..?

**17 ఏళ్ల ప్రవాసం వీడి..** ఉ బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు జియావుర్ రహ్మాన్, మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడే తారిఖ్ రహ్మాన్. 2002-2006 మధ్య ఖాలిదా జియా అధికారంలో ఉన్న సమయంలో రహ్మాన్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారు. ఆ సమయంలోనే ఆయనపై పలు అవినీతి కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వానికి సమాంతరంగా పాలన సాగిస్తున్నారనే ఆరోపణలు కూడా వచ్చాయి. దీంతో అమెరికా సహా బంగ్లా విపక్షాలు ఆయనను 'డార్క్ ప్రిన్స్'గా అభివర్ణించాయి. హసీనా అధికారంలోకి వచ్చిన తర్వాత రహ్మాన్ ఓ కేసులో అరెస్టయి బెయిల్‌పై విడుదలయ్యారు. ఆ తర్వాత అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం 2008లో లండన్ వెళ్లిపోయారు. అప్పటినుంచి అక్కడే నివసిస్తూ అక్కడినుంచే బీఎన్‌పీ కార్యకలాపాలను పర్యవేక్షించారు. గతేడాది డిసెంబరులో తల్లి ఖాలిదా జియా అనారోగ్యానికి గురవడంతో 17 ఏళ్ల తర్వాత మళ్లీ సొంతగడ్డపై అడుగుపెట్టారు. తల్లి మరణా నంతరం పార్టీ పగ్గాలు అందు కున్నారు. నిరసనలు, హింసాత్మక ఘటనలతో అస్థిరంగా మారిన దేశంలో మళ్లీ ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని తీసుకొచ్చే దిశగా విస్తృత ప్రచారం చేపట్టారు. 'బంగ్లా ఫస్ట్' నినాదంతో యువతను ఆకర్షించారు. అవి ఫలించి తాజా ఎన్నికల్లో ఘన విజయాన్ని దక్కించుకున్నారు.

**భారత్ స్నేహ వీచిక.. :** ఇటీవల కాలంలో భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. షేక్ హసీనా గద్దె దిగడం, మైనార్టీలైన హిందువు లపై బంగ్లాదేశ్‌లో దాడులు ఇరుదేశాల బంధాన్ని ఊగిసలాటలో పడేశాయి. రెండు దేశాల మధ్య గత 18 నెలలుగా ద్వైపాక్షిక సమావేశాలు జరగలేదు. ఈ పరిణామాల వేళ ఎన్నికల్లో రహ్మాన్ విజయం కీలకంగా మారింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ పోస్ట్ ప్రాధా న్యం సంతరించుకుంది. చైనా, పాకిస్థాన్ కంటే ముందుగానే బంగ్లాదేశ్‌లో నూతన నాయకత్వాన్ని స్వాగతిస్తూ భారత ప్రధాని పోస్ట్ చేశారు. ప్రజాస్వామ్య, ప్రగతిశీల బంగ్లాదేశ్‌కు భారత్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మోదీ పోస్ట్‌కు బీఎన్‌పీ ధన్యవాదాలు తెలిపింది.

# ఎన్నికలకు ముందు.. మహిళల ఖాతాల్లో రూ.5వేలు



చెన్నై : తమిళనాడు శాసనసభకు ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరగనున్నట్లు ప్రచారం జరుగుతోన్న నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మహిళలకు గుడ్ న్యూస్ చెప్పారు. కలైంగర్ పథకం కింద ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున రాష్ట్రంలోని 1.3 కోట్ల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసినట్లు ప్రకటించారు. ఈ మొత్తంలో రూ.2,000 సమ్మర్ స్పెషల్ అని పేర్కొన్నారు. ప్రతినెలా మహిళలకు అందించే రూ.1000 ఆర్థిక సహాయాన్ని ముందుగానే అందించినట్లు తెలిపారు. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలలో స్త్రీలకు ఇవ్వాల్సిన రూ.3 వేలకు మరో రూ.2000 కలిపి మొత్తం రూ.5వేలు మహిళల ఖతాలలో జమ చేసినట్లు స్టాలిన్ తెలిపారు. మహిళలకు ఆర్థిక మద్దతు, సంక్షేమం, సాధికారత, స్వయంఉపాధి కల్పించడం ఈ పథకం ఉద్దేశమన్నారు. ఎన్నికల పేరుతో కొందరు ఈ పథకాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తాను మాత్రం ఈ విషయంలో వెనక్కి తగ్గనని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీకి మద్దతివ్వాలని మహిళలను అభ్యర్థించారు.

## వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మచిలీపట్నం పర్యటన





**మచిలీపట్నం మార్చి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వడ్డెర స్థితిగతులను, సమస్యలను తెలుసుకోవడానికి రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆంధ్ర రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు, డైరెక్టర్లతో కలిసి మంగళవారం మచిలీపట్నం పర్యటించారు. వడ్డెర అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ , డైరెక్టర్లకు మచిలీపట్నం వడ్డెర సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. మూడు స్తంభాల సెంటర్ నుంచి బలరాంపేట వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భారీగా వడ్డెర సామాజిక ప్రజలు పాల్గొన్నారు. కృష్ణాజిల్లా వ్యాప్తంగా వడ్డెరలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి వడ్డెర నాయకులు మచిలీపట్నం వచ్చారు. బలరామునిపేట సెంటర్లో స్థానికులతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాతి, మట్టి పని చేసే వడ్డెరలు రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. వీరి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పలు పథకాలను తీసుకువచ్చిందని ఈ పథకాలను లబ్ధిదారులకు అందేలా చూస్తామని నాయకులు తెలిపారు.సందర్భంగా వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ వడ్డెర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,నారా లోకేష్ లు కట్టుబడి ఉన్నారని తెలిపారు. వడ్డెరలు ఎప్పటినుంచో ఎస్టీ జాబితాలో చేర్చాలని అనేక ఉద్యమాలు చేశారని, కూటమి ప్రభుత్వం వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి సిద్ధంగా ఉందన్నారు. గతంలో ఆదరణ 1, 2 పథకాలను తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిందని అదేవిధంగా ఆదరణ 3 పథకంను వడ్డెర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కోరారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ డైరెక్టర్ మహాలక్ష్మి, మచిలీపట్నం వడ్డెర సంఘ నాయకులు బత్తుల దుర్గాప్రసాద్, వేముల దుర్గారావు, శివరాత్రి నాగరాజు, వేముల దుర్గాప్రసాద్, బోసు దుర్గారావు, గుంజ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.


## చేజర్ల సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం





**చేజర్ల మార్చి 24 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ఆదేశాలతో కిమ్స్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్లూరి గిరినాయుడు సూచనలతో మంగళవారం మండల కేంద్రమైన చేజర్ల గ్రామంలో కేంద్ర ప్రైమరీ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ నందు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చేజర్ల తహశీల్దారు ఆర్.మస్తానయ్య మండల సొసైటీ చైర్మన్ బూదళ్ళ వీరరాఘవ రెడ్డి మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు షేక్.సిరాజుద్దీన్ మండల వ్యవసాయ అధికారి హిమబిందు సొసైటీ సీఈఓ ఖలీల్ తెలుగుదేశం పార్టీ నాయకులు స్వర్ణ రాంప్రసాద్ నాయుడు హరీష్ చౌదరి ఎంపిటిసి మస్తానయ్య ఎస్సీ సెల్ నాయకులు సోమవరపు హజరత్తయ్య అరవ దామోదర రెడ్డి గడ్డం వెంకటేశ్వర్లు రైతులు పాల్గొనడం జరిగింది.ఈ యొక్క ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చేజర్ల మండల రైతులందరూ ఉపయోగించుకోవాలని వారు కోరారు.

## 70 మంది వృద్ధులకు చీరలు పంపిణీ



**పెనుగంచిప్రోలు, మార్చి 24( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం లోని ముచ్చింతాల గ్రామంలో మంగళవారం కోలకాని బాలస్వామి,దేవకరు ఐమ్మ గార్ల వర్ధంతి సందర్భంగా వారి కుమారులు రెవ ఫా. కోలకాని మరియన్న , కోలకాని యోబు , వారి మనవళ్లు. రెవ ఫా.కోలకాని జయపాల్ రాయ్, క్రాంతి కుమార్ రాయ్ , కరణ్ రాయ్, వీరు ముచ్చింతాల గ్రామంలో 70 మంది వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు...

# సామాజిక సేవకులను గుర్తించడం స్వచ్ఛంద సంస్థల బాధ్యత

**ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్**

**మరుగునపడిన స్వచ్ఛంద సేవకులను గుర్తించిన విపంచి ఫౌండేషన్**





**హైదరాబాద్, మార్చి 24, (వార్తాప్రభ) :** హైదరాబాదు లోని రవీంద్ర భారతి లో బాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యం తో విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ ఉగాది 2026 పురస్కారాల కార్యక్రమాన్ని విపంచి ఫౌండేషన్ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తెలంగాణ భాషా సాంస్కృతిక సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఐఏఎస్, ముఖ్యఅతిథిగా హాజరై, అవార్డు గ్రహీతలకు ఉగాది పురస్కార పత్రం, మెమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాలలో కృషి చేసిన వారిని గుర్తించి వారికి అవార్డు ఇవ్వడం వలన వారు అధిక ఉత్సాహంగా పనిచేస్తారని వారు అన్నారు. విపంచి ఫౌండేషన్ ద్వారా చేయడం ఎంతో అభినందనీయమని, ఫౌండేష చేస్తున్న పలు సేవలను ఈ సందర్భంగా వారు ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉంటూ సేవలు చేస్తున్న పలు రంగాలకు చెందిన వ్యక్తులను, సంస్థలను గౌరవించడం ఎంతో శుభపరిణామం అని వారు తెలిపారు. వివిధ రంగాలలో నిష్ణాతులైన ఉద్దండులను ఒకే వేదికపై చేర్చడం ఫౌండేషన్ కృషి అనిర్వచనం అని వారు పేర్కొన్నారు.

**వివిధ రంగాలలో కృషిచేసిన అవార్డు గ్రహీతలు** ఆచార్య ఏ ఏ ఎన్ రాజు – జీవన సాఫల్య పురస్కారం, చలపాక ప్రకాష్ –సాహిత్యం, తొర్ర రమేష్ – పాత్రికేయ రంగం, రాయపోలు అనంతనారాయణ – విద్య, దాయం ఝాన్సీ రాజిరెడ్డి – గ్రామీణ గ్రంథాలయం, దేవిన శ్రీనివాస్ – కళా రంగం వీరికి ముఖ్య అతిథి ఏనుగు నరసింహారెడ్డి చేతుల మీదుగా పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజీ బాలా చారి మాట్లాడుతూ మరుగున పడుతున్న గ్రామీణ కళలను తట్టి లేపుతూ, గ్రామాలకు ఉతం ఇస్తున్న విపంచి ఫౌండేషన్ ను వారు కొనియాడారు. "స్టార్ట్ లైబ్రరీ సేవ్ లైబ్రరీ " అనే నినాదంతో గ్రామ గ్రామాన గ్రంథాలయాల ఏర్పాటు కోసం పరితపిస్తున్న విపంచి ఫౌండేషన్ వారు ప్రశంసించారు.పోలోజు రాజు, వెంకటాచారి, నకిరేకంటి సతీష్, పాండు లు పాటలు పాడి సబికులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి, కల్లూరి రమేష్, విపంచి ఫౌండేషన్ గౌరవ సలహాదారుడు అందోజు నాగభూషణం, కమిటీ సభ్యులు గడ్డం సత్యనారాయణ, నరసింహ చారి, అనుముల అక్షయ, బూరుగు గోపికృష్ణ, కూరెళ్ల ఉపేందర్, అక్షిత, సాయిచంద్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ నగర్ కాలనీ అభివృద్ధికి సహకరించండి- అసోసియేషన్ సభ్యులు.

**వివిధ పార్టీల నేతలను కలిసిన నూతన కార్యవర్గం.**







**కూకట్ పల్లి,మార్చి 24(వార్తాప్రభ):** ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర్ నగర్ డివిజన్ లోని హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు తమ కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు రాజకీయాలకు అతీతంగా సహాయ సహకారాలు అందించాలని హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన నేపథ్యంలో, పిఏసి చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ,బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మారబోయిన రవికుమార్ యాదవ్,మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, ను సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, పార్కు అభివృద్ధి వంటి అంశాలపై నేతలతో చర్చించారు. కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతుల కల్పనలో చొరవ చూపాలని విన్నవించారు.దీనికి స్పందించిన నేతలు కాలనీ అభివృద్ధికి తమ వంతు మద్దతు ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు, కాలనీవాసులు టీ.నర్సింలు,బాలు యాదవ్,లక్ష్మీనారాయణ,ప్రగతి నగర్ అధ్యక్షులు తిరుపతి రావు, హనుమాన్ నగర్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి వెంకట్,కోశాధికారి వీరేష్,సోపన్ రావు శంకర్ సింగ్,పరమేష్ గౌడ్, రాములు,కాసిం, శ్రీకాంత్ యాదవ్, జోగారావు,చంద్రశేఖర్,రవి,డేవిడ్ మోజేష్,పాల్గొన్న రావు,శ్రీశైలం దశరథ్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర యజ్ఞంలా సీఎం కప్

- తెలంగాణ మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తాం
- క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తాం
- సీఎం కప్ రాష్ట్ర స్థాయి ముగింపు వేడుకల్లో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



**హైదరాబాద్, మార్చి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ మట్టి లోని మాణిక్యాల క్రీడా ప్రతిభను సానపెట్టేందుకే సీఎం కపూర్ పోటీ నిర్వహించామని ఇది ఒక నిరంతర కార్యక్రమంలో గా కొనసాగిస్తామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈరోజు ఎల్బీ ఇండోర్ స్టేడియంలోరెండవ విడత సీఎం కప్ పోటీల ముగింపు ఉత్సవాలు రాష్ట్ర స్థాయి వివరాలు ఛాంపియన్షిప్ టీమ్లకు ప్రొసీల బహుకరణ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న మట్టిలో మాణిక్యాలను గుర్తించేందుకే రెండు విడతలుగా సీఎం క పోటీలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఒక నిరంతర ప్రక్రియ లాగా దీనిని ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని తెలిపారు.క్రీడల్లో విజయం సాధించాలంటే కేవలం ప్రభుత్వ ప్రోత్సాహం మాత్రమే క్రీడాకారులకు కృషి పట్టుదల ఉండాలని అప్పుడు మాత్రమే క్రీడాకారులు చాంపియన్లుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు.యువ క్రీడాకారులకు సైనా నెహ్వాల్ వంటి క్రీడాకారుల జీవితం స్ఫూర్తి కావాలని ఆయన అన్నారు.సీఎం క పోటీలో పాల్గొన్న క్రీడాకారుల ప్రతించి వారికిస్పోర్ట్స్ స్కూల్లో అకాడమీ లలో అవసరమైతే ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు.స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ క్రీడా ప్రతిభ గుర్తింపు కొరకే సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఇది నిరంతరం జరిగే ప్రక్రియ లాగా ముందుకు వెళ్తామని తెలిపారు.క్రమశిక్షణ కలిగిన క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహిస్తామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు, ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం కప్ పోటీల విజయవంతంలో క్రీడా సంఘాల భాగస్వామ్యం ఎంతో ఉందని, ఎన్నో ప్రభుత్వ శాఖలు విభాగాలు సహకారం వల్లనే పోటీలు విజయవంతంగా కొనసాగాయని తెలిపారు.మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి మాట్లాడుతూ, సీఎం క పోటీలలో దాదాపు 5 లక్షల 40 వేల మంది క్రీడాకారులు ఆన్లైన్లో నమోదు చేసుకోగా, వారి సంపూర్ణ సమాచారాన్ని క్రీడా అవసరాలకు అనుగుణంగా క్రోడీకరిస్తున్నామని తెలిపారు.

**ఓవరాల్ ఛాంపియన్‌గా అదిలాబాద్** గ్రామీణ మండల అసెంబ్లీ జిల్లా రాష్ట్రస్థాయి ఐదుఅంచల్లో కొనసాగిన ఈ పోటీల్లో అది ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జట్టు ఓవరాల్ ఛాంపియన్ గా నిలబడగా, రెండో స్థానంలో రంగారెడ్డి జిల్లా మూడో స్థానంలో కరీంనగర్ జిల్లా నిలిచాయి.విజేతలకు మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి సైనా నెహ్వాల్ సోని బాలాదేవిలు ట్రోఫీలు అందజేశారు. సీఎం కప్ పోటీల విజయవంతంకి కృషిచేసిన వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థలకు స్పోర్ట్స్ అథారిటీ ఘనంగా సన్మానం చేసి జ్ఞాపికలను బహూకరించింది ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల డివైఎస్ఓ లు, క్రీడా సంఘాల ప్రతినిధులు స్పోర్ట్స్ అథారిటీ కోచులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య జయశంకర్ విగ్రహ ఆవిష్కరణ

**ముఖ్య అతిథిగా విగ్రహాన్ని ఆవిష్కరించిన కొలన్ హన్మంత్ రెడ్డి**

**జయశంకర్ సార్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి-హన్మంత్ రెడ్డి పిలుపు**



**కుత్బుల్లాపూర్/ప్రగతి నగర్, మార్చి 24, (వార్తాప్రభ) :** తెలంగాణ సిద్ధాంతకర్త, ఆరు దశాబ్దాల ఉద్యమ ప్రదాత, అపర మేధావి స్వర్గీయ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ (సార్) జ్ఞాపకార్థం ప్రగతి నగర్‌లోని అలీప్ సర్కిల్‌లో విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, జయశంకర్ సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**తెలంగాణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు** ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ సార్ పోషించిన పాత్ర చిరస్మరణీయం. ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను తన మేధస్సుతో ప్రపంచానికి చాటిచెప్పిన సిద్ధాంతకర్త ఆయన. తెలంగాణ జాతిపితగా పిలువబడే జయశంకర్ సార్ జీవితాంతం ప్రజల కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసమే శ్రమించారు" అని కొనియాడారు. ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఇచ్చే అసలైన గౌరవమని, తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని హన్మంత్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ పరిధిలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రముఖులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. జయశంకర్ సార్ అమర్ రహే అంటూ చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది.

# సీఎం ప్రజావాణిలో 399 దరఖాస్తులు



**హైదరాబాద్, మార్చి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన 210వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 399 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 138, రెవెన్యూ శాఖకు సంబంధించి 56, ఇందిరమ్మ ఇండ్ల కోసం 122 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 83 దరఖాస్తులు అందాయి. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సూర్య ప్రకాష్, ఏ.సీ.పీ. ఉమేందర్, ఎన్.ఆర్.ఐ.సలహా మండలి వైస్ చైర్మన్ మంద భీం రెడ్డి, ప్రవాసి ప్రజావాణి సమన్వయకర్త బొజ్జా అమరేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వివక్షత లేని సమాజ నిర్మాణమే ఎస్సీ కమీషన్ లక్ష్యం

**- అట్రాసిటీ కేసులు పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి .- చట్టం దుర్వినియోగం కాకుండా కౌన్సిలింగ్ చేస్తున్నాం...-అట్రాసిటీ కేసులు పై పోలీస్ అధికారుల వెంటనే సంధించాలి - ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కె. ఎస్. జవహర్...**








**విజయవాడ : మార్చి 24 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అసమానతలు, కుల వివక్షరహిత సమాజమే లక్ష్యంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ పనిచేస్తుందని అట్రాసిటీ కేసుల పరిష్కారం దిశగా అధికారులు అడుగులు వేయాలని జిల్లా అధికారులకు సూచించడం జరిగిందని రాష్ట్ర ఎస్ సి కమీషన్ చైర్మన్ కె ఎస్ జవహర్ తెలిపారు.విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్ట్రేట్ లో ఎస్సీ అట్రాసిటీ కేసులు సమస్యల పరిష్కారం పై ఎస్ సి కమీషన్ చైర్మన్ మంగళవారం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశంలో ఆయన వివిధ అంశాలపై మాట్లాడారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ లతో వివిధ అంశాలపైన అపరిష్కృతంగా ఉన్న సమస్యలపైన చర్చించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో కె ఎస్ జవహర్ మాట్లాడుతూ జిల్లాలో23 ప్రభుత్వ శాఖలకు సంబంధించి వెల్ఫేర్ స్కీమ్స్ వాటి అమలు తీరు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ కు సంబంధించిన అంశాలపై సమీక్ష చేశామన్నారు. జిల్లాలో ఎస్ సి ఉద్యోగాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు పై పూర్తి స్థాయిలో చర్చించినట్లు తెలిపారు.పోలీస్, రెవిన్యూ డిపార్ట్మెంట్ల లో పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు చేశామని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన గణాంకాల ప్రకారం జిల్లాలో 51 అట్రాసిటీ కేసులు పెండింగ్ లో ఉన్నాయన్నారు.ల్యాండ్ కు సంబంధించి 33, సర్వీస్ మేటర్ 29, జనరల్ 45 కేసులు పెండింగ్ లో ఉన్నాయన్నారు.విజయవాడ డివిజన్లోనే దాదాపు 27 అట్రాసిటీ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వీటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు.అట్టడుగు వర్గాలు అభివృద్ధి చెందితేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్న అంబేద్కర్ ఆలోచనలే శిరోధార్యంగా పనిచేస్తున్నామన్నారు.లబ్ధిదారుల్ని ఆదుకునే విధంగా చర్యలు తీసుకోమని అధికారులకు చెప్పామన్నారు. అట్టడుగు వర్గాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. అధికారులు ఎస్ సి సమస్యలు పరిష్కరించి సమాజంలో గౌరవం పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదిశగా అడుగులు వేయాలని సూచించారు.మతం మారితే రిజర్వేషన్లు వర్తించవు అన్న సుప్రీంకోర్టు తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. భారత దేశంలోనే అత్యంత ప్రాముఖ్యమైన అంశంగా మతం ఎప్పటినుంచో ఉందన్నారు.ఎవరైనా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సిందేనన్నారు.మతం అనేది వివాదం చేయకుండా ఆలోచిస్తే ఎవరికి ఇష్టం వచ్చిన మతం వాళ్ళు ఎంచుకుంటారన్నారు.రిజర్వేషన్ కి మతాన్ని ముడిపెట్టిన సందర్భంలో సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్ లైన్స్ ను అందరూ ఆమోదించాలన్నారు.రాజకీయాలను, రిజర్వేషన్లను మతం నుంచి విడదీయలేముహిందూ, ముస్లిం, క్రిస్టియన్ అనేది ఆరాధన క్రమంలో వారు అనుసరించే విధానంలో ఉంటుందని,బాప్టిజం తీసుకొని చర్చికి వెళ్లడం, చర్చి మెంబర్ అయితేనే క్రిస్టియన్ గా గుర్తించాలని రాజ్యాంగం చెప్పిందని గుర్తు చేశారు.అలా కాకుండా లోపల ఏ దేవుడికి దండం పెట్టుకున్నారో మనకు ఎలా తెలుస్తుందన్నారు.కొన్ని ప్రాంతంలో ఎస్సీలకు గడ్డాలు, మీసాలు కూడా చేయడం లేదని,ఆ తరహా వివక్ష వివాదాలు అధికారుల దృష్టికి వచ్చినప్పుడు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు క్షేత్రస్థాయి వరకు వెళ్లడం లేదన్నారు.సామాన్యుడికి కులపరమైన ఇబ్బందులు వస్తే ఖచ్చితంగా వారికి రక్షణగా ఉంటామన్నారు. భారతదేశంలో ఎన్నో చట్టాలు దుర్వినియోగం అవుతున్నాయన్నారు. అట్రాసిటీ చట్టం కూడా కొన్ని సందర్భాలలో దుర్వినియోగం చేసే వాళ్లకు కూడా మేము కౌన్సిలింగ్ చేస్తున్నామన్నారు.అవతల వైపు బాధితులు న్యాయపరంగా ఉంటే వారికి రక్షణ కల్పిస్తామన్నారు. ఈ చట్టాన్ని స్వార్థానికి వినియోగిస్తే, నిజంగా అవసరం ఉన్నోళ్లు కూడా దీన్ని వాడుకోలేరనే నిజాన్ని దళిత సోదరులు గుర్తించాలన్నారు. దయచేసి ఎవరు అలా చట్టాలకు విరుద్ధంగా అక్రమంగా కేసులు పెట్టవద్దని కోరుతున్నామని వివరించారు. ఎన్ టి ఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు జిల్లా యంత్రాంగం నిర్విరామంగా పనిచేస్తుందన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో గృహ నిర్మాణం, మరుగుదొడ్ల ఏర్పాటు, వ్యవసాయ కూలీలకు అవసరమైన సహాయ సహకారం వంటి అంశాలలో వేగవంతమైన సేవలు అందించేందుకు జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారని పేర్కొన్నారు. అట్రాసిటీ కేసులలోని బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం తో పాటు జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్ ఎస్ సి కమీషన్ సెక్రటరీ చిన రాముడు, సభ్యులు శ్రీపతి బాబు, డి.ఆర్. గౌతమ్ మేకల దాస్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మి నరసింహం, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కె ఎల్ హర్షిత, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ ఎ.మురళి కృష్ణ వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు

# 74 రోజుల్లో 170 కస్టడీ మరణాలు




న్యూఢిల్లీ : జనవరి 1 నుంచి మార్చి 15 వరకు 74 రోజుల్లో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 170 కస్టడి మరణాలు సంభవించాయని మంగళవారం పార్లమెంటుకు కేంద్ర హోంమంత్రిత్వశాఖ తెలిపింది. 2021 నుంచి 2026 వరకు రాష్ట్రాలవారీగా కస్టడీ మరణాల వివరాలను పరిశీలిస్తే.. గత సంవత్సరంతో పోలిస్తే కస్టడీ మరణాల సంఖ్యలో గణనీయమైన పెరుగుదలను చూపిస్తుంది. 2024-25 : 140, 2023-24 : 157, 2022-23 : 163, 2021-22 : 176 కస్టడీ కేసులు నమోదయ్యాయి. బీహార్‌లో ఈ ఏడాదిలో 19 కేసులు, రాజస్థాన్ 18, ఉత్తరప్రదేశ్‌లో 15 కస్టడీ మరణాలు నమోదయ్యాయి. ఇక వీటి వరుసలో పంజాబ్, గుజరాత్, మహారాష్ట్రలో 14 కేసులు నమదయ్యాయి. దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడులో 7, తెలంగాణ : 5, కర్ణాటక : 3, కేరళ : 3, పశ్చిమ బెంగాల్ : 7, ఒడిశా : 9, అస్సాం : 5, అరుణాచల్‌ప్రదేశ్ :3 కస్టడీ మరణాలు నమోదయ్యాయి.మిజోరాం, సిక్కిం, లడఖ్‌లలో ఎలాంటి మరణాలు సంభవించలేదు. ఇక ఢిల్లీలో నాలుగు కస్టడీ మరణాలు నమోదయ్యాయి. జమ్మూ అండ్ కాశ్మీర్‌లో ఎలాంటి మరణాలు నమోదుకాలేదు. అండమాన్ అండ్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి రాష్ట్రాల్లో ఒక్కో కేసు చొప్పున నమోదయ్యింది. జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) నుండి రాష్ట్రాల వారీగా అందిన సమాచారం మేరకు కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంహెచ్‌ఎ) పార్లమెంటుకు తెలిపింది. అయితే ఈ డేటాను పరిశీలిస్తే గతేడాది కంటే ఈ ఏడాది కస్టడీ మరణాలు అధికంగా ఉన్నాయని తెలుస్తోంది.

## గ్రామ పంచాయితీ కార్యాలయం, తరకటూరు
## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 1/2026 తేది. 24-03-2026

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, తరకటూరు గ్రామ పంచాయితీలో ది.01-04-2026 నుండి ది.31-03-2027 వరకు సంవత్సర కాలం కాంట్రాక్టు పద్ధతిపై పని చేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కొరబడుచున్నవి. సదరు టెండర్లు ది.28-03-2026వ తేది మధ్యాహ్నం గం.12.00 నుండి 1.00 గం.ల వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం.1.30 నిమిషాలకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. టెండరు షరతులు ఇతర వివరాలు కార్యాలయం పని చేయు వెళలందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని వివరము టెండరు పోస్టుల సంఖ్య | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య నిర్వహణ సిబ్బంది స్వీపర్లు - ఇద్దరు (2) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 1000/- |
| 2) | మంచినీటి సరఫరా నిర్వహణా పనులు - ఇద్దరు (2) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 1000/- |
| 2) | వీధి దీపముల రిపేరు - ఒకరు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 1000/- |

నోట్ :-
1. గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- శ్రీమతి చిన్నం వెంకట రమణమ్మ
సర్పంచ్
గ్రామ పంచాయితీ -తరకటూరు
గూడూరు మండలం, కృష్ణా జిల్లా

సం/- శ్రీ పెనుమాల సుజాత
కార్యదర్శి
గ్రామ పంచాయితీ -తరకటూరు
గూడూరు మండలం, కృష్ణా జిల్లా

## గ్రామ పంచాయితీ కార్యాలయం, ముచ్చర్ల
## పెడన మండలం
## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 03/2026 తేది. 25.03.2026.

కృష్ణాజిల్లా, పెడన మండలం, ముచ్చర్ల గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.30.03.2026 వ తేది ఉదయం 11.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 12.00 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు అవసరం | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- చందన జగన్మోహన్‌రావు
సర్పంచ్
గ్రామ పంచాయితీ -ముచ్చర్ల

సం/- పి.వి.రవి కిరణ్
కార్యదర్శి
గ్రామ పంచాయితీ -ముచ్చర్ల

## గ్రామ పంచాయితీ కార్యాలయం, కొప్పల్లి
## పెడన మండలం
## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 03/2026 తేది. 25.03.2026

కృష్ణాజిల్లా, పెడన మండలం, కొప్పల్లి గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.30.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య నిర్వహణ కోసం ఒక వ్యక్తి సేవలు అవసరం | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- శ్రీమతి పూరిల్ల దుర్గాభవాని
సర్పంచ్
గ్రామ పంచాయితీ -కొప్పల్లి

సం/- పి.వి.రవి కిరణ్
కార్యదర్శి
గ్రామ పంచాయితీ -కొప్పల్లి

## గ్రామ పంచాయితీ కార్యాలయం, మద్దిపట్ల
## గూడూరు మండలం
## టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. 03/2026 తేది. 25.03.2026

కృష్ణాజిల్లా, గూడూరు మండలం, మద్దిపట్ల గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం 2026-27 ఆర్థిక సంవత్సరమునకు అనగా (ది.01.04.2026 నుండి 31.03.2027 వ తేది వరకు) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.టెండరు షరతులు ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.సదరు టెండర్లు ది.28.03.2026 వ తేది మధ్యాహ్నం 1.00 గం,లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ,వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.30 గం,లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | మంచినీటి సరఫరా మరియు విద్యుత్ దీపాల నిర్వహణ - (1) ఒక వ్యక్తి సేవలు | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ. 1000/- |

నోట్ :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

సం/- శ్రీమతి బత్తిన సరిత
సర్పంచ్
గ్రామ పంచాయితీ -మద్దిపట్ల

సం/- శ్రీ నందూరి హరిబాబు
కార్యదర్శి
గ్రామ పంచాయితీ -మద్దిపట్ల

# కనిమెర్లతండా లో హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు

- పోరాట నగర్లో పశువుల హాస్టల్ ప్రారంభం









**మైలవరం,మార్చి 24 (వార్తాప్రభ) :** మైలవరం మండల పరిధిలోని కనిమెర్లతండా లో 15వ ఆర్థికసంఘం నిధులు రూ.36 లక్షలతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనం (హెల్త్ సెంటర్) నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మంగళవారం శంకుస్థాపన చేశారు.అనంతరం పోరాట నగర్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఇజిఎస్) నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన పశువుల వసతి శాలను (పశువుల హాస్టల్) కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు తో కలసి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ పల్లెల్లో ఆరోగ్య కేంద్రాల నిర్మాణం తో వైద్యసేవలు అందుబాటులో ఉంటాయన్నా రు. మైలవరం నియోజకవర్గంలో రూ.9.35 కోట్ల తో 29 హెల్త్ సెంటర్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు.అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణా లు పాటిస్తూ సకాలంలో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం చంద్రబాబు పశువుల హాస్టళ్లకు బీజం వేశారన్నా రు. మూగజీవుల కోసం మేత, తాగునీరు, షెడ్లు వంటి ఇతర ప్రాథమిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సన్న, చిన్నకారు, పశు పోషకుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ పశుపోషకుల సంక్షేమం కోసం కూడా కృషి చేస్తోందని అభినందించారు.

**పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పాలఉత్పత్తి లేదు :** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పాలఉత్పత్తి లేదని ఎమ్మెల్యే తెలిపారు.పాలు నిత్యావసర వస్తువుగా మారిందన్నారు.పాడి పరిశ్రమ అభివృద్ధి చెందితేనే అందరికీ నాణ్యత తో కూడిన పాలు లభిస్తాయన్నారు. ఇందుకోసం పశుసంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం పలు రాయితీలను కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం,కృష్ణా మిల్క్ యూనియన్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని పాడి పశు వులను వృద్ధి చేసుకుని నాణ్యమైన పాల దిగుబడి సాధించాల న్నారు.

**దాణా ఖర్చులు తగ్గించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి :చలసాని ఆంజనేయులు..** పశుపోషకులు దాణా ఖర్చులు గణనీయం గా తగ్గించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు పిలుపునిచ్చారు. మైలవరం మండల పరిధిలోని పోరాట నగర్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఇజిఎస్) నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన పశువుల వసతి శాల(పశువుల హాస్టల్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మంగళవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ నియోజకవర్గానికి ఒక పశువుల వసతిశాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోడం సంతోషంగా ఉందన్నారు. పశు గ్రాస అభివృద్ధికి హరిత గోపాలం పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశు గ్రాసం సాగును ప్రోత్సహిస్తూ, పశు గ్రాస క్షేత్రాలు మరియు మేత నర్సరీల ఏర్పాటుకు ఆర్థిక సహాయం చేయడం మన రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు అందిస్తున్న గొప్ప వరాలని కొనియాడారు.పాడి రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ పథకా లను మంజూరు చేసినందుకు గాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కి,అలాగే ఈ పశువుల వసతి శాలను ఏర్పాటు చేయుటకు సహకరించిన పార్లమెంట్ సభ్యుల కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మైలవరం ఏఎంసి చైర్మన్ పొనకళ్ల నవ్యశ్రీ,, జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల గాంధీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి విజయ్ బాబు, మైలవరం మండల అధ్యక్షులు గోపాల స్వామి,మైలవరం నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ , ఎంపీడీవో పి.అనురాధ,పాల సంఘ అధ్యక్షులు లంక రామకృష్ణ వరప్రసాద్, మండల కూటమి నాయకులు, గ్రామ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొలువు సాధించిన చేవెంద్ర హైస్కూల్ పూర్వ విద్యార్థికి సత్కారం



**పెడన,మార్చి 24 (వార్తాప్రభ) :** చేవెంద్ర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థినికి ఘన సత్కారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేవెంద్ర నందు 2022-2023 సంవత్సరం లో పదవ తరగతి విద్యను అభ్యసించిన నల్లమోతు శ్రీ చైతన్య ప్రస్తుతం ఏఏ ఎన్ ఎమ్ అండ్ వీవీ ఆర్ ఎస్ ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో చదువుతూ ఉండగానే టి.వి. ఎస్ బ్రేక్స్ ఇండియా కంపెనీ లో చెన్నై నందు కొలువు సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కటకం పాండురంగారావు ఇతర ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని అభినందించారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయిని దుర్గ ఆ విద్యార్థికి డ్రెస్ మెటీరియల్ అందజేశారు. పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ అడపా వరలక్ష్మి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు అంకెం పమిడేశ్వరరావు మరియు గ్రామ పెద్దలు మొదలగువారు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

# జనసేనలో నారీ భేరి




**కృత్తివెన్ను,మార్చి 24 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండల జనసేన పార్టీలో ఇప్పటివరకు కొనసాగుతున్న మహిళ నాయకత్వ లోటు తీరే విధంగా పార్టీలో నారీ భేరి మోగింది. చెరుకుమిల్లి గ్రామంలో జరిగిన భారీ బహిరంగ సభలో బందర్ ఎంపీ వల్లభనేని బాలశౌరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు చెరుకుమిల్లి గ్రామం నుండి పమిడికొండల ఆంజనేయులు, నీలిపూడి గ్రామం నుండి పాశం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. ఇదే సందర్భంలో లక్ష్మీపురం గ్రామానికి చెందిన పులగం మావుళ్ళమ్మ ఆధ్వర్యంలో మహిళలు జనసేన పార్టీలో చేరారు. మావుళ్ళమ్మ చేరికతో ఇప్పటివరకు పార్టీ లో ఉన్న ప్రత్యక్ష మహిళా కార్యకర్తల లోటు తీరినట్టైయ్యింది. జనసేన పార్టీకి మహిళా అభిమానులు, మహిళా ఓటర్లు ఉన్నారు. అయితే ప్రత్యక్షంగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొనే మహిళా కార్యకర్తలు లేకపోవడం ఇప్పటివరకు ఆ పార్టీలో లోటుగా ఉంది. ఇప్పుడు మహిళలు ప్రత్యక్షంగా చేరడంతో జనసేన పార్టీలో నారీభేరి మోగింది. మావుళ్ళమ్మ స్ఫూర్తితో మరికొన్ని గ్రామాలలో మహిళలు ప్రత్యక్షంగా పార్టీలో చేరి అవకాశాలు ఉన్నాయి. స్థానిక సంస్థల సమయానికి పార్టీని పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలని సంకల్పంతో నాయకత్వం ఉంది. ఈ నేపథ్యంలో మహిళలు పార్టీలో చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# జూదం ఆడుతూ పోలీసులకు దొరికారు

- 11 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్
- రూ.40,200లు నగదు స్వాదీనం


**మైలవరం,మార్చి 24 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం పరిధిలోని పుల్లూరు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 11 మంది పోలీసులకు పట్టుబడ్డారు. మైలవరం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సిబ్బంది తో కలిసి మంగళవారం పేకాట శిబిరంపై దాడి చేశారు.ఈ దాడిలో 11 మంది పేకాటరాయుళ్లు ను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.40,200 ల నగదు స్వాధీన చేసుకున్నామని ఎస్ఐ సుధాకర్ తెలియజేశారు.మండల పరిధిలో ఎవరైనా జూదం, కోడిపందాల నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# లక్షన్నర భక్తులకు విశిష్ట సేవలను అందించిన పి.ఎల్.పి. యాదవ్, గుమ్మా గంగరాజులకు ఘన సత్కారం




**మార్కాపురం,మార్చి 24 (వార్తాప్రభ) :** వేణుతల కాటంరాజు గంగాభవాని తిరుణాల సందర్భంగా విచ్చేసినటువంటి 1,50,000 పైగా భక్తులందరికీ వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు నిర్విఘ్నంగా పండుగ నిర్వహించేందుకు తీవ్రమైనటువంటి కృషి సల్పిన ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్, అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్ లను బీసీవై పార్టీ ఎర్రగొండపాలెం మార్కాపురం నియోజకవర్గాల ఇన్చార్జులు ఆత్మానంద్ యాదవ్, న్యాయవాది విజయ వర్ధన్ యాదవ్ లు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆత్మనంద యాదవ్ మాట్లాడుతూ అత్యంత జన సమర్థంగా ఉన్నటువంటి శ్రీ కాటమరాజు గంగమ్మ తిరుణాలను తమ కమిటీ సభ్యుల యొక్క సంపూర్ణ సహాయ సహకారాలతో భక్తులు దాతల యొక్క ఆర్థిక, హార్థిక సహకారంతో తెలుగుదేశం పార్టీ ప్రభలు రెండు, బీసీవై పార్టీ ప్రభ ఒకటి, వైయస్సార్సీపి ప్రభ ఒకటి నిర్వహించడానికి అన్ని విధాలుగా సహకరించడంతో తమ పని సులువు అయిందని వారు తెలియపరిచారు. బీసీవై పార్టీ యొక్క ఎలక్ట్రికల్ ప్రభా వద్దకు సుమారు 25 వేల మంది పార్టీ అభిమానులు యాదవులు భక్తులు విచ్చేసి జరిగినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారని, కమిటీ వారు తమ ప్రభ వద్దకు మిగతా ప్రభల దగ్గరికి వెళ్లినట్టుగానే విచ్చేసి ఆలయ అభివృద్ధికి తమపార్టీ తరపున సహకారాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు గంగుల ఎల్లయ్య యాదవ్, బిసివై పార్టీ నాయకులు శివ యాదవ్,కళ్యాణ్ రాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చెరుకుమిల్లి గ్రామంలో రైతన్నా మీ కోసం




**కృత్తివెన్ను,మార్చి 24 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు రైతులకు అవగాహన కల్పించడం కోసం కృత్తివెన్ను మండలం చేరుకుమిల్లి గ్రామంలో మంగళవారం రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్థానిక అధికారులు కూటమి నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గశ్రీ మాట్లాడుతూ అర్హత కలిగిన రైతుల ఖాతాల్లోకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూడు విడతలుగా ?20,000 ఆర్థిక సహాయం జమ చేసింది అని రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధుల ద్వారా రూ.2677 కోట్ల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ఈ సహాయం రైతులకు పంటల సాగు ఖర్చులను తగ్గించడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయంలో మరింత అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే సూచించారు. వ్యవసాయ అధికారులు వ్యవసాయ అభివృద్ధికి ఊతమిచ్చే పంచ సూత్రాలతో పాటు వివిధ అంశాలపై రైతులకు ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాధురి కిరణ్ మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసిరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కూనసాని చిన్న, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగిడి చెన్నకేశవరావు ప్రధాన కార్యదర్శి యాదవ్ రెడ్డి కొండ, నాగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ చేకూరి వెంకట్రావు, కొమ్మలపూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీనివాసరావు చెరుకుమిల్లి గ్రామ తెదేపా అధ్యక్షుడు పట్టపు నాగుల మీరా కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గున్నారు

# శీతల పానీయాలు ఆరోగ్యానికి హానికరం



**తిరువూరు (ఎన్టీఆర్ జిల్లా),మార్చి 24 (వార్తాప్రభ) :** శీతల పానీయాలు ఆరోగ్యానికి హానికరమని, వాటికి బదులుగా మజ్జిగ, నిమ్మరసం వంటి సహజ పానీయాలు సేవించాలని ఎం పి డి ఓ సీ. హెచ్. రవి బాబు పిలుపు నిచ్చారు. శీతల పానీయాలు -నష్టాలు అనే అంశంపై జెవివి ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. గంగాధర్, నాయకులు యం. హరికృష్ణ, యం. రాం ప్రదీప్, యం. సుధాకర్, పి. శీనయ్య, పి. ఉషారాణి, పి.వి శరత్ బాబు, యూ. టీ. ఎఫ్ నాయకులు పి. వెంకట స్వామి, జి. కోటేశ్వరరావు, కె. మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ టెస్టింగ్ లో మెలుకువలపై శిక్షణ



**మైలవరం,మార్చి 24 (వార్తాప్రభ) :** స్థానిక మండల ప్రజా పరిషత్ సభ మందిరంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఏఇఇ నవీన్ కుమార్ వాటర్ టెస్టింగ్ లో మెలుకువలపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు మంగళవారం ఒక్క రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులలో త్రాగు నీటి నాణ్యత ను ఎలా పరీక్షించాలి, అంగన్వాడీ కేంద్రాలలో,ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో, ప్రభుత్వ సెక్టార్లకు సరఫరా చేస్తున్న త్రాగునీటి నాణ్యతను తప్పనిసరిగా పరిశీలించడం తదితర అంశాలపై శిక్షణఇచ్చారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులు శుభ్రపరుస్తున్నారా? లేదా? దీనిపై క్రమం తప్పకుండా విజిట్ చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు.వాటర్ టెస్టింగ్,వాటర్ ట్యాంక్ క్లీనింగ్ వివరాలు ఎప్పటికప్పుడు పి ఆర్ వన్ యాప్, డబ్ల్యూ క్యూ ఎం ఐ ఎస్ యాప్ లలో అప్లోడ్ చేయాలని, అలాగే ప్రతిరోజు క్లోరిన్ నాణ్యతను పరిశీలించాలని అవి ఎలా చేయాలో ఆర్ డబ్ల్యు ఎస్ ఏఇఇ నవీన్ కుమార్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ ఇచ్చారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188